PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

చందా వివరాలు

	పేరెంటుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సర చందా	26-00	31-20
అర్ధ సంవత్సరం	13-00	15-60
3 మాసములు	6-50	7-80

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ శుక్రవారం 23-2-1973 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 314, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

ఈ శీతాకాలమున
నూర్జహాన్ బిలియన్ టైన్
చర్మ సుకుమారమునకు, కేశరక్షణకు,
ఆనందమయ పరిమళమునకు వాడండి.
నూర్జహాన్ సెంట్సు కంపెనీ
విశాఖపురం.

304227

గుంటూరులో ఎస్.పి.కి విజ్ఞాపన ఇవ్వ బోయిన విద్యార్థినులపై లాఠీఛార్జి

19 మందికి గాయాలు; 50 మంది అరెస్టు

(స్వకీయ విలేఖరి) గుంటూరు, ఫిబ్రవరి 22 :

సుమారు 50 మంది విద్యార్థి కార్యాచరణ సంఘం విద్యార్థినులు ఈ మధ్యాహ్నం జిల్లా పోలీసు సూపరింటెండెంటు బంగళాకు వెళ్ళి విజ్ఞప్తి సమర్పించబోగా మహిళా పోలీసులు చాలా ఘోరముగా కొట్టి కూరంగా వ్యాన్‌లోకి ఎక్కించి తీసుకుపోయారు.

'ఈ సీకటిలో ఉండడం మా కల వాటే! ఓసారి సవర్ కట్, యింకో సారి విద్యుచ్ఛక్తి పనివారి సమ్మె, మరోసారి వానరోజుల్లో ప్యూజులు పోవడం, యిప్పుడు కర్ఫ్యూలో బ్లాక్‌అవుట్!'

వీరలు పట్టుకొనిగుండె బరబరాలాగి బూటు కాలుతో తన్నుచూ తమనువ్యానులోకి ఎక్కించారని దెబ్బలుతిన్న విద్యార్థినులు మా విలేఖరితో చెప్పారు.

ఈ దుష్కృత్యములలో 19 మంది గాయపడ్డారు. కుమారి ఎల్. జయశ్రీ, కుమారి ఎ. సరస్వతి గారలకు తీవ్రంగా గాయాలు తగిలాయి. ఆసుపత్రిలో చేర్చబడ్డారు. వారు అచట కోలుకుంటున్నారని ఆసుపత్రి అధికారులు తెలియజేశారు.

మహిళా పోలీసులు గుండెలమీద కూడా కొట్టారని విద్యార్థినులు చెప్పారు. రెండు వాచీలు, ఒక బంగారపు చెవి దుద్దు పోయాయని వారు తెలియజేశారు.

దెబ్బలుతిన్నవారిలో విద్యార్థినుల నాయకురాలు యు. బి. గీత కూడా ఉన్నారు. కన్నడ దేశమునుండి వచ్చిన ఈమెకున్న ఆంధ్ర అభిమానము మన ఆంధ్ర మహిళా పోలీసులకు ఢిల్లీ – హైదరాబాద్‌లోని ఆంధ్ర నాయకులకు లేకపోవడం సిగ్గుచేటు అని విద్యార్థి నాయకులు అన్నారు.

పోలీసు సూపరింటెండెంట్ బంగళావద్ద 50 మందిని అరెస్ట్ చేశారు.

ఆనందతీర్థ అగ్రహారం (ఫండ్) ఆఫీసు యేవన్ మహిళలు లాలాపేట పోలీసు స్టేషన్ వద్ద పికెటింగ్ చేయగా 35 మందిని అరెస్ట్ చేశారు. ఆసుపత్రి అధికారులు విద్యార్థి నాయకులు పత్తిడి తెచ్చిన పదవ దెబ్బలు తిన్నవారిని చూచుటకు అనుమతించారు.

జనవరి 20వ తారీకున జరిగిన పోలీసు కాల్పులలో గాయపడ్డ 18 ఏళ్ల వయస్సుగల దుంపా వెంకటరెడ్డి నిన్న రాత్రి 7.30 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు.

జిల్లా విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ డి. జె. ప్రసాద్ జిల్లా కలక్టర్లు, పోలీసు సూపరింటెండెంటుల నుండి చిన్న పోలీసు అధికారుల వరకు లాఠీచార్జీలన్న తమది బాధ్యత కాదన్నప్పుడు మరెవరిది బాధ్యత అని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో తమని రెచ్చగొట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

మండపేటలో

ఎ. సి. టి. ఓ. ఆఫీస్ దగ్ధం

హైదరాబాదు, ఫిబ్రవరి 22 : ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు కొందరు గత సోమవారం నాడు తూర్పు గోదావరి జిల్లా మండపేటలోని అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ కార్యాలయాన్ని తగులబెట్టినట్లు నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు. నష్టం వివరాలు తెలియలేదు.

---:o:---

ఆంధ్రలో అల్లర్లకు విదేశ ప్రోత్సాహం: యాదవ్ ఆరోపణ

భువనేశ్వర్, ఫిబ్రవరి 22 : యిటీవల ఆంధ్ర, ఒరిస్సా, అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో జరిగిన అల్లర్లకు విదేశీ శక్తుల ప్రోత్సాహం వున్నట్లు తాము అనుమానిస్తున్నట్లు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు యిచ్చట పేర్కొన్నారు.

ఈ అంశంపై దర్యాప్తు జరుపవలసిందిగా ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

తణుకు పోలీస్ స్టేషన్ పై నాటు బాంబు

తణుకు, ఫిబ్రవరి 22: నిన్న తెల్లవారు జామున తణుకు టవున్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆందోళనకారులు తిరిగి నాటు బాంబు విసిరినట్లు తెలుస్తోంది. ఈ వారములో స్టేషన్ పైన బాంబులు విసరడం ఇది రెండవసారి. జిల్లా పోలీసు సూపర్నింటు తమ సిబ్బందితో ఇక్కడ మకాం చేసి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.

బ్రిడ్జి స్లీపర్లకు నిప్పు

విజయవాడ, ఫిబ్రవరి 22 : ద్వారపూడి అనవర్తి స్టేషన్‌ల మధ్య ఒక బ్రిడ్జికి గల స్లీపర్లను కొంతమంది ఉద్యమకారులు తగులబెట్టారు. దగ్గరలో ఉన్న కాపలాదారులు చూసి మంటలను ఆర్పివేశారు.

పిఠంగిపురం పేరేచర్ల స్టేషన్ల మధ్య సుమారు 154 స్టీలు తాళాలు కనిపించడం లేదు.

ఈ రోజు మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో 20 మంది ఉద్యమకారులు భీమవరము అసిస్టెంటు ఇంజనీరింగ్ ఆఫీసువద్ద పికెటింగ్ జరిపారు. రైల్వే కారులు పోనివ్వకుండా అటంకపరిచారు.

---:o:---

విద్యుత్ బోర్డు ఎన్. జి. వో. ల సమ్మె

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు ఎన్. జి. ఓ. ల సమ్మె నేటి నుంచి తెలంగాణా ఎన్. జి. ఓ. సమ్మె వల్ల పాక్షికంగా సమ్మెను ప్రారంభించారు. ఈ నెల 28 వరకు ఈ సమ్మె సాగుతుంది. అయితే ఈ సమ్మెలో తక్కువ మంది పాల్గొన్నట్లు చెప్పబడుతున్నది.

విద్యార్థుల రిలే నిరాహారదీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 22: పంజాగుట్టలోని తెలంగాణా విద్యార్థి ఫ్రంట్ శిబిరం వద్ద రిలే నిరాహార దీక్షలు సాగుతున్నాయి. కండీకల్ గేట్ వద్ద కొత్త శిబిరాన్ని ప్రారంభించారు. అక్కడ శ్రీ మహ్మద్ కైజర్ నాయకత్వాన తొలి విద్యార్థులు నేడు 24 గంటల నిరాహార దీక్ష ప్రారంభించారు.

శ్రీ సుంకర హెచ్చరిక

ఢిల్లీ చర్చలకు చూపడం ఉద్యమానికి వెన్నుపోటు

కడపటి వార్త, ఫిబ్రవరి 22: "నాయకులందరూ ఏకగ్రీవంగా నిలబడి ఉద్యమాన్ని మరింత పట్టుదలతో సాగించవలసిన అవసరం ఉండగా, చర్చల కోసం ఢిల్లీ వైపు చూడడం అత్యంత గర్హనీయం. ఉద్యమాన్ని వెన్నుపోటు పొడవడం" అంటూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ నేడొక హెచ్చరిక ప్రకటన చేశారు. ఈ చర్చలకు అర్రులు చాపే ధోరణి ప్రజలను గందరగోళపరుస్తున్నదంటూ ఆయన తన ప్రకటనలో ఇలా అన్నారు:—

"ఒక వైపున ఆంధ్ర ఉద్యమ నాయకులను, కార్యకర్తలను వివక్షణారహితంగా అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు గావించి జైళ్లలో నిర్బంధిస్తూ, మరియొక వైపు శాంతియుత సత్యాగ్రహము జరుపుతున్న డాక్టర్లు, న్యాయవాదులు మొదలగు మేధావంతులైన, పికెటింగ్ జరుపుతున్న స్త్రీలపైన అమానుషంగా లాఠీచార్జీ జరుపుతూ ఆంధ్రావని నంతా మిలటరీ, సి.ఆర్.పి.ల కేంద్రంగా తయారు చేసిన శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వంతో మన నాయకులు కొందరు చర్చల కోసం తాపత్రయంపడడం దురదృష్టకరం. ఆంధ్రప్రజలు పార్టీరహితంగా గత నాలుగు మాసాలుగా ఎన్నో కష్టనష్టాలకు గురియై, మరెందరో విరవరుల ఆత్మార్పణ చేసి సాగిస్తున్న ఈ బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమము తుది దశకు చేరుకున్న ఈ అవసర తరుణంలో ఇట్టి ప్రయత్నములు జరగడం మరింత దారుణం. అన్ని పార్టీల వారు, ఆంధ్ర ఉద్యమమునకు సంబంధించిన అన్ని దృక్పథాలవారు కలసి నరసరావుపేటలో సమావేశమై ఏర్పాటుచేసుకున్న ప్రత్యేక రాష్ట్ర సాధన సంయుక్త సమితి నిర్ణయాలకు వ్యతిరేకంగా, శ్రీ సుబ్బారెడ్డి గారు చెప్పినట్లుగా వ్యక్తిగత హోదాతో ఢిల్లీ ప్రయాణము సాగించి ప్రధానమంత్రితో చర్చలు జరిపిన మన్త్రి మంత్రుల చర్చల పర్యవసానమేమిటో ప్రజలకు అర్థంకాలేదు. ప్రధానమంత్రి, ప్రజాభిప్రాయాన్ని తెలిసికొని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని మన్నించే సూచనలు కనపడుటలేదు. అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ ఇంకా ఈ ప్రజా ఉద్యమాన్ని భూస్వాముల, కోటీశ్వరుల, స్వార్థపరుల ఉద్యమంగా చిత్రించడానికి ప్రయత్నిస్తున్నారు, ఇట్టి అవసరమైన తరుణంలో నాయకులందరూ ఏకగ్రీవంగా నిలబడి ఉద్యమాన్ని మరింత పట్టుదలతో సాగించవలసిన అవసరముండగా చర్చల కోసం ఢిల్లీ వైపు చూడటం అత్యంత గర్హనీయం. సి.ఆర్.పి. మిలటరీ ఉపసంహరించకుండా తుపాకీ కాల్పులపై న్యాయవిచారణ జరుపకుండా, క్షతగాత్రులు, అమరవీరుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించకుండా, ఉద్యోగస్తుల బర్తరఫ్ ఆర్డర్లను రద్దుచేయకుండా, ప్రధానమంత్రి సూత్రప్రాయంగా విభజనకు అంగీకరించకుండా, ఎవ్వరితోనూ, ఎక్కడ, ఎవ్వరూ ఆంధ్ర ప్రజల తరపున చర్చలు జరుప వీలులేదని నిర్వందంగా ప్రకటించిన మన నాయకులు ఇప్పుడు చర్చల కోసం ప్రయత్నించడం ఉద్యమాన్ని వెన్నుపోటు పొడవడమే అవుతుంది. ఇదే విషయాన్ని శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు తమ ప్రసంగాలలో పదే పదే ఆంధ్ర ప్రజలకు హామీ ఇచ్చారు. అట్టి శ్రీ సుబ్బారెడ్డిగారిని కూడా ఢిల్లీకి తీసుకునివెళ్లి చర్చలలో పాల్గొనజేయడానికి ప్రయత్నాలు గావిస్తున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా ఒక సంవత్సర కాలములో ప్రజాభిప్రాయ సేకరణకు రిఫరెండం జరుపుతున్నట్లు దానికి వేర్పాటు నాయకులు కూడా అంగీకరించబోతున్నట్లు ఢిల్లీనుండి ఒక వార్త వచ్చింది. ఈ వార్తలు, నాయకుల యొక్క ఈ ప్రకటనలు ప్రజలలో అయోమయ పరిస్థితులను కల్పించుచున్నవి. లోగడ మన ఆంధ్ర

(మిగతా 2 వ పేజీలో)

సంతాపము

విజయవాడ శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్సు మేనేజరు ఎస్. వెంకటరావుగారు 22 2-73 సాయంత్రం 4 30 గంటలకు స్వర్గస్థులైరి వారి మరణానికి మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్సు
శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్సు సిబ్బంది.

ప్రధానమంత్రికి రాష్ట్రవిభజన ఆవశ్యకత వివరించేందుకు

ఈ నెల 26 కల్లా ఢిల్లీ రావలసిందిగా వేర్పాటు ఎం.ఎల్.ఏ.లకు కొప్పా రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్న శాసనసభ సభ్యులందరు తమ వాదాన్ని ప్రధానమంత్రికి వివరించడానికి ఫిబ్రవరి 26వ తేదీకల్లా ఢిల్లీ చేరుకోవలసిందిగా ప్రత్యేక రాష్ట్రవాది అయిన పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ నేడు విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో ఫిబ్రవరి 27 వ తేదీ ప్రధానమంత్రి జవాబు ఇవ్వనున్నారు.

సమైక్య రాష్ట్రాన్ని కోరుతున్న ఆంధ్ర తెలంగాణా నాయకులు చాలా మంది ఇదివరకే ఢిల్లీకి వచ్చి వున్నారు. ఆంధ్ర, తెలంగాణా వేర్పాటు కోరుతున్న వారు ఫిబ్రవరి 26వ ఇక్కడ సమావేశం కానున్నట్లు తెలుస్తున్నది.

శ్రీశైలం ప్రాజెక్టు కార్మిక సంఘం ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : ప్రజల నిత్యజీవనం, పరిపాలనా యంత్రాంగంలో ఏర్పడిన సంక్షోభాన్ని నివారించడానికి ఆంధ్రప్రదేశ్ సమస్యపై శీఘ్ర పరిష్కారం అవసరమని శ్రీశైలం ప్రాజెక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. జె. మోహనరావు నేడొక ప్రకటనలో సూచించారు.

ప్రభుత్వము ప్రశాంత పరిస్థితులను ఏర్పరచాలంటే సత్వరమే అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ రావుండు టేబుల్ సమావేశము ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

తెలంగాణా ప్రజా ప్రతినిధులు

శ్రీ సత్యనారాయణరెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రత్యేక తెలంగాణాను కోరుతున్న పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు వెంటనే కాంగ్రెసు పార్టీ నుంచి రాజీనామా చేసి, పార్లమెంటులోను, శాసనసభలోను పటిష్టమైన ప్రతిపక్షంగా ఏర్పడాలని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటన చేశారు.

ఇలా చేయనినాడు ప్రజలు వీరిని అనుమానించగలరని, ప్రజోద్యమాన్ని కాంగ్రెస్‌లోని ముఠాతగాదాలకు, స్పర్థలకు వినియోగించుకుంటున్నారని భావించడానికి అవకాశ మిచ్చినవారు కాగలరని హెచ్చరించారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనకుండా, త్యాగాలు చేయకుండా కేవలం మాటలు చెప్పడంవలన ప్రయోజనంలేదని కూడా ఆయన ఈ ప్రకటనలో హెచ్చరించారు.

సమైక్యవాదుల మధ్య ఐక్య కార్యాచరణకు పథకం

శ్రీ వి. బి. రాజు నాయకత్వాన ఉభయ ప్రాంతాలకు చెందిన 45 మంది వ్యూహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: రాష్ట్రంలోని వేర్పాటు వాదులను రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చలు ప్రారంభించవలసిందిగా ఒప్పించేందుకు కాంగ్రెసు అధ్యక్షునికి సహాయం చేయాలని ఆంధ్రప్రదేశ్‌లోని 45 మంది సమైక్యవాదులైన ఎం. పి. లు శాసనసభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చారని రాజ్యసభ సభ్యుడు శ్రీ వి. బి. రాజు నేడిక్కడ చెప్పారు. నిన్న రాత్రి తాను ఏర్పాటు చేసిన సమావేశంలో పై విధంగా నిర్ణయం జరిగిందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీని పటిష్టం చేసి, ప్రధానమంత్రి విధానాలను, ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రజలకు విశదీకరించాలని కూడా నిర్ణయించామన్నారు.

సమైక్యవాదులను సమీకరించవలసిన ఆవశ్యకత పై కూడా ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరినదని శ్రీ రాజు తెలిపారు.

ఈ నెల 25 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశం జరుపవలసినదీ నిర్ణయించబడుతుందని, నిన్న రాత్రి ఇక్కడ జరిగిన సమావేశంలో ఏ తీర్మానాన్ని ఆమోదించలేదని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు పి. రంగారెడ్డి, ఎస్. రామచంద్రారెడ్డి, టి. అంజయ్య, కె. ఎల్. ఎన్. ప్రసాద్, రషీద్ అహ్మద్ ఖాన్, శ్రీమతి గాడ్‌ఫ్రే ప్రభృతులు వున్నారని శ్రీ వి. బి. రాజు [illegible]

విజయవాడ నుంచి క్రమేపీ రైళ్లు, బస్సులు కదలిక

తపాలా సర్వీసుల పునరుద్ధరణ కృషి

విజయవాడ, ఫిబ్రవరి 22 : ప్రత్యేకాంధ్ర ఉద్యమం ఉధృతి ఫలితంగా కీలక వ్యాపార కార్యకలాపాలన్నీ బంద్ అయిపోయిన విజయవాడ పట్టణంలో రైల్వే, బస్సు సర్వీసులు తిరిగి యథాపూర్వస్థితికి క్రమేపీ వస్తున్నట్లు నేడిక్కడ అధికారికంగా తెలియచ్చింది.

నేటి వుదయం ఆర్. టి. సి. బస్సుడిపో వద్ద ప్రశాంతంగా వున్నది. దూర సమీప ప్రయాణీకుల బస్సులు, చాలావరకు నిండుగా బయలు దేరి వెళ్లిన కాలం కాకలంగా కదులుతున్నాయి.

19 వ తేదీనుంచి తపాలాఆఫీసులుకూడా పశ్చిమ ప్రాంతంలో తప్ప తతిమ్మా ప్రాంతాలలో పనిచేస్తున్నట్లు, రిజిస్టర్డ్ ఉత్తరాలు, మణియార్డరులు కూడా తీసుకుంటున్నట్లు, ఒక నిశాళ్ళ బట్టించేలా తప్ప మద్రాసు హైదరాబాద్ ఉత్తరభారత్ ప్రాంతాలకు ఉత్తరాలు వెళ్తున్నట్లు విజయవాడపట్టణంలో వారానికి మూడుదోజులు ఉత్తరాల బట్వాడా జరుగుతున్నట్లు అధికారికంగా తెలిసింది.

ప్రస్తుతం హైదరాబాద్—మద్రాసు, విజయవాడ—మద్రాసు — హైదరాబాద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్‌రైళ్లు, రెండుప్యాసింజర్‌లు నడుస్తున్నాయి. మార్గమధ్యంలో ఆందోళనకారుల అటకాంపంపు లేదా, యితరమైన ఫిష్‌ప్లేట్లు తొలగింపు లాంటి యిబ్బందుల వల్ల కొంచెం ఆలస్యంగా మాత్రం నడుస్తున్నాయి.

మద్రాసు మెయిల్ కూడా నడిచే వీలు

మద్రాసు హావుర మెయిల్, గుంటూరు పుల్లీ రైళ్లు కూడా నడపటానికి విజయవాడ డివిజన్ నేడు సంసిద్ధతను వ్యక్తం చేసింది. నేడు ఫిబ్రవరి 5 వ తేదీ తరువాత మొట్టమొదటిసారి కోస్తా ఆంధ్ర మీదుగా మద్రాస్ నుంచి కలకత్తాకు మెయిలు బండి ఉత్తరాలు పట్టుకుని నడిచే అవకాశాలున్నాయి. ఇది ఇలా వుండగా విజయవాడ పట్టణ సమీపాన గల గన్నవరం ఎయిర్‌డ్రోం కూడా జిల్లా సివిల్ పోలీసు అధికారులు సంసిద్ధతను వ్యక్తంచేస్తే ఎయిర్‌లైన్సువారు తెరిచే ప్రయత్నంలో వున్నారు.

ఉద్యమంలో స్వల్ప విరామానికి కారణాలు

పట్టణంలో ఉద్యమం నీరులలో కనపడకపోవటానికి కారణం, ఒకటి నెలల తరబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులను, తదనుబంధ సంస్థల కార్యకలాపాలను విజయవంతంగా, ధైర్యత్యాగ నిరతితో ఉద్యమకారులు నిలుపుచేశారు. స్తంభింపజేశారు. ఈ లోగా అఖిల భారత ప్రతిపక్షాల నాయకులు — స్వతంత్ర పార్టీ, సోషలిస్టుపార్టీ, జనసంఘం, డి.ఎం.కె. మున్నగు పార్టీలు ఆంధ్ర ఉద్యమాన్ని పార్లమెంటులో కేంద్రం దృష్టికి తెచ్చే నిమిత్తం తమ పరిపూర్ణ మద్దతులను ప్రకటిస్తూ—వచ్చి వెళ్లారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనాయి. అక్కడ లాబీవర్గంలో ఈ ఉద్యమ ఉధృతి బాగా వ్యాపించి వున్నట్లు యిక్కడకు తెలియవచ్చింది. పదేపదే కేంద్ర నాయకత్వం ప్రశాంతత ప్రశాంతత అంటూ పాకులు చెబుతున్నారు. కనుక కొంత రాజకీయ ప్రయత్నానికి అవకాశం యిచ్చిచూడటం ప్రజాస్వామ్య వద్దతికి విరుద్ధంగాదేమోనన్న అభిప్రాయం ఉద్యమకారులలో కలిగివుండొచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. వెళ్లిళ్ల కాలం వచ్చింది. యీ నెల 25 తరువాత మళ్లీ ముహూర్తాలు లేవు. కనుక అది కూడా యీ ప్రయాణీకుల రద్దీకి కొంతకారణం అని వూహిస్తున్నారు. తంగేడు నిర్ణయాలు కూడా కొందరు పెద్ద ఆశాభావంతో కాకపోయినా, నిర్లిప్తతతోనైనా ఎదురు చూస్తున్నారు. అయితే ఉద్యమంలో వున్న యువతరం ఆంధ్రసేనవంటి సంస్థలు ప్రజాఉద్యమంలో నాయకుల నిర్ణయాలన్నా ప్రజా ఆదేశమే ముందందుకు దోహదకారి అని తమ తీవ్రతను యింకా కొనసాగిస్తున్నారు. పరిపాలన కార్యకలాపాలు అస్తవ్యస్తములు, రాకపోకలు, బండ్‌పేసే రాజ్యాంగ, రాజ్యాంగేతర సంక్షోభాలకు దారితీసిన వెనుకటి ఉద్యమంలో విధిచేయవలసి? బస్సుడుపార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి సమాధానం ఏమిమన్తుందో? అందులో ప్రతేకాంధ్రప్రస్తావనేతీరునవుండగలదోచూడడంలోక్కటేతాత్కాలికమైనమార్గం అన్న మాటలు కూడా వినిపిస్తున్నాయి. పరిణామాత్మకమైన ఆంధ్రుల పోరాటాన్ని దేశ భవిష్యత్‌ను ప్రజాస్వామ్య రీతిలో నిర్ణయించే పార్లమెంట్‌లో ప్రతిబింబించటం జరుగుతున్న ఈ తరుణంలో అధికార పక్షంలోని ప్రత్యేకాంధ్రవాదులు, ప్రతిపక్షాలు శ్రీమతి ఇందిరాగాంధికి లుది ఆమె ప్రతిష్టకువెందిన వ్యవహారంగా తీసుకోరాదని ఎంతవరకు చెప్పగలరో చూడవలసి వున్నది.

మిగతా 5వ పేజీలో

ఉద్యమం తగ్గినట్లు భావించరాదు

—శ్రీ తెన్నేటి ప్రకటన

రాజమండ్రి, ఫిబ్రవరి 22: ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం సన్నగిలిపోయిందని భావించడం పొరపాటని కేంద్ర కార్యాచరణసమితి అధ్యక్షులలో ఒకరైన శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడిక్కడ ఒక ప్రకటనలో అన్నారు.

కొంతమంది 'పిలవని పేరంటానికన్నట్లు' శ్రీ విశ్వనాథం ఇంకా యిలా తెలిపారు:

"మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీల యజమానులు, పనివారు మా కార్యాచరణ సమితి అభీష్టానికి అనుగుణంగానే పని చేస్తున్నారు. రైళ్లను ఆపివేయాలని సమితి ఒక్కసారి ఇస్తే రైల్వే అధికారులే రైళ్లను ఆపుజేసుకుంటున్నారు. ఎన్. జి. ఓ. లు, టీచర్లు, విద్యార్థులు, యువకులు, న్యాయవాదులు, వైద్యులు ఈ ఉద్యమాన్ని కొనసాగించాలన్న కృతనిశ్చయంతో వున్నారు.

"పరిస్థితి ఇలా వుండగా సి.ఆర్.పి. దళాలు సైన్యం, భద్రతా దళాలు మరింతగా రాష్ట్రానికి పంపబడుతున్నవి. అన్ని రకాల పద్ధతులలోను ఉద్యమాన్ని అణచివేయడానికి అదనపు దళాలు తరలించబడుతున్నవి. ఎన్. జి. ఓ. హోమ్‌లను కూడా ప్రభుత్వం ఆక్రమించుకొనడం ప్రారంభించింది. కొన్ని హోటళ్ల యజమానులను కూడా నిర్బంధంలో పెడుతున్నారు.. ఇలాంటప్పుడు ఉద్యమం తగ్గిపోయిందని మనం ఎలా చెప్పగలము? సైన్యానికి, సి. ఆర్. పి. దళాలకు అధికారులుగా వచ్చిన వారు ఇక్కడి పౌర అధికారుల ఉత్తర్వులను పాటించాలి. శాంతియుతంగా వుండాలని ప్రతిరోజు ప్రకటనలు జారీ చేస్తున్న రాష్ట్రపతి, ఇక్కడి పౌర అధికారులకు సహాయపడేందుకే పంపామని, శత్రుదేశానికి కాదని తమ సైన్యానికి, సి. ఆర్. పి. దళాలకు చెప్పాలని కోరుతున్నారును."

---:o:---

తెలంగాణా ఎన్. జి. వో. ల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం కార్యవర్గము కార్యాచరణ సంఘం సమావేశం, సమ్మె పరిస్థితి పరిశీలనకుగాను ఈ నెల 25వ ఇక్కడ సమావేశం కాగలదని కార్యదర్శి శ్రీ బి. స్వామి వాధన్ ప్రకటించారు.

శాసనసభ్యులు, ఎం. పి.ల ధోరణి: విజయవాడ లాయర్ల ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 22 : ఆంధ్ర ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెస్‌కు చెందినవారు తమ పదవులను అంటిపెట్టుకు వుండడం కోసం ఎన్నెన్నో ఎత్తుగడలను, ఆంధ్రలో గడచిన మూడు నెలలుగా కని వినీ ఎరుగని త్యాగాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర విభజనకు నిజాయితీ గల చర్యలు గైకొనని ప్రధాని నిర్దాక్షిణ్యా, నిర్దాక్షిణ్య వైఖరిని విజయవాడ న్యాయవాదుల సంఘం తీవ్రంగా ఖండించింది.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు పార్లమెంట్‌సభ్యులు తమ పార్టీలకు, సభ్యత్వాలకురాజీనామాలిచ్చిఆంధ్రులకుప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డు జరిగినప్పుడు వేటిపై ఏవాభిప్రాయాలకు రావలసినదీ నర్చించబడుతుందని, నిన్న రాత్రి ఇక్కడ జరిగిన సమావేశంలో ఏ తీర్మానాన్ని ఆమోదించలేదని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు పి. రంగారెడ్డి, ఎస్. రామచంద్రారెడ్డి, టి. అంజయ్య, కె. ఎల్. ఎన్. ప్రసాద్, రషీద్ అహ్మద్ ఖాన్, శ్రీమతి గాడ్‌ఫ్రే ప్రభృతులు వున్నారని శ్రీ వి. బి. రాజు [illegible]

త్వరితగతిన సాధ్యపడేందుకు తోడ్పడాలని సంఘం విజ్ఞప్తి చేసింది.

ప్రజోద్యమాన్ని అణచివేయాలనే దురుద్దేశంతో ప్రజానాయకులను తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో యిరికించడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నాలను సంఘం తీవ్రంగా ఖండించింది.

దమనపూర్వక, శత్రుత్వపూర్వక విధానాన్ని అవలంబించి శ్రీయుతులు జూపూడి యజ్ఞనారాయణ, కర్లపూడి రామవరావు, జి. మురళిమోహన్ (న్యాయవాదులు)ను, ఆంధ్ర సేనకు చెందిన శ్రీయుతులు కె. రామచంద్రరావు, ఎస్. వి. ఎల్. నరసింహారావును అరెస్ట్ చేసినందుకు ప్రభుత్వాన్ని విజయవాడ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు.

1972—73 ఆర్థిక సర్వేలో వెల్లడి

కొత్త బడ్జెట్‌లో పన్నుల భారం పెరిగే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : అభివృద్ధి కార్యక్రమాల అమలుకై పన్నులద్వారా అదనపు వనరులను సమీకరించాని, స్వాధీన పెట్టాలను బాధకలిగించినా సరే కటువైన నిర్ణయాలను తీసుకోక తప్పదని బడ్జెట్‌కు సంబంధించి జరిపిన ఆర్థిక సర్వేలో సిఫారసు చేయబడింది.

1972—73 సంవత్సర ఆర్థికపరిస్థితిని పరిశీలించిన ఈ సర్వే నివేదిక నేడు పార్లమెంటుకు సమర్పించబడింది.

1972—73 సంవత్సరం చాలా ప్రతికూలమైనదని, 1.5 నుంచి 2 శాతం మేరకు మాత్రమే జాతీయాదాయం పెరుగుతుందని తీవ్రంగా పేర్కొనబడింది.

ఇక్కడ లోటు 72—73 లో రు. 293 కోట్లు వుంటుంది. బడ్జెట్ అంచనాలో రు. 252 కోట్లు పేర్కొన బడింది.

కోట్ల మువ్వరం, వ్యవసాయోత్పత్తులు తగ్గిపోవడం, ధరలు పెరగడం, విదేశీ ద్రవ్య నిల్వలు తరిగిపోవడం, విదేశీ సహాయం బాగా తగ్గిపోవడం ఇవన్నీ క్లిష్ట పరిస్థితికి కారణమని ఈ నివేదికలో వెల్లడించబడింది.

ఈ పరిణామాల రంగంలో ఉత్పత్తి పుంజుకోవచ్చునన్నదే ఆశ మాత్రం కలదని 1973 తో దీని అభివృద్ధి రేటు 7 నుంచి 8 శాతం వరకు పుంజుకోవచ్చునని ఈ సర్వేలో తెలిపారు.

1973—74 లో వర్షాలపరిస్థితి సక్రమంగా వుంటే అర్థికాభివృద్ధి రేటు 5 శాతానికి మించవచ్చునని, ఆహారధాన్యాల ఉత్పత్తులు 11.2 కోట్ల టన్నులమేరకు వుండవచ్చునని అంచనాగిరిగేత ధరలు స్థిరపడే అవకాశాలు వుండగలవని ఈ సర్వేలో పేర్కొనబడింది.

1973—74లో ఆర్థిక రంగంలో కార్యక్రమాలు మరుగుగా వుండవచ్చునని అంచనవ ప్రణాళిక అమలుకు తగిన 'మానసిక' వాతావరణం నెలకొల్పవలసి వుస్తుందని సర్వేలో పేర్కొనబడింది.

ప్రత్యక్ష పన్నులు పెరిగే అవకాశం వుండాలని, అధిక లాభాల విధానాన్ని అరికట్టాలని సూచించబడింది.

పన్నుల ఎగవేతను నిరోధించడానికి గట్టి చర్యలు తీసుకోవాలని, ఎగుమతుల అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని ఈ సర్వేలో సూచించారు.

—:o:—

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, వారపత్రిక నాయత్రిక మరియు భారతి మాస పత్రిక వ్యాపార బాధ్యతకై నిర్వహించుటకు ఏజెంట్లు కావలెను.

పేరు	జిల్లా
ఆతకుట	పశ్చిమ గోదావరి
మల్కిపురం	"
పేటపాలెం	గుంటూరు
త్రిపురాపురం	"
పహాబాద్‌పగర్	వరంగల్

మేనేజరు, ఆంధ్రపత్రిక

సుంకర హెచ్చరిక

1 వ పేజీ తరువాయి

నాయకులు చేసిన అనేక పొరపాట్లు ఫలితాలను నేడు మన ఆంధ్రజాతి అనుభవిస్తూ ఉండగా, తిరిగి మరల పొరపాట్లు చేయడం ఆంధ్రజాతి దురదృష్టకరము. ఉద్యమ విస్తృతికై కార్యక్రమాన్ని అప్పగిస్తే ప్రజలు అనుగుణంగా ఉంటే చర్చలు జరపటానికి కార్యక్రమాన్ని కోరడం అత్యంత శోచనీయం. దీనినంతటినిబట్టి చూస్తే ఉద్యమాన్ని విభజించి, వీరికలు తెచ్చడానికి ఇందిరాగాంధి, కేంద్రప్రభుత్వము వేస్తున్న ఎత్తుగడలలో మనవారు కూడా చిక్కుకొన్నట్లు కనిపిస్తున్నది.

ఒకవైపున తెలంగాణాలో కూడా రాష్ట్ర విభజనకై ఉద్యమము ఉధృతంగా రావున్న తరుణంలో మనము చర్చల పేరుతో మీన మేషాలు లెక్కపెట్టడం ఆంధ్రజాతి భవితవ్యానికే గొడ్డలిపెట్టు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నిర్మించుకున్న ఈ ప్రజా ఉద్యమం విజయవంతం కావడం తథ్యం. రాష్ట్ర విభజన అనివార్యం.

ఇట్టి పరిస్థితులలో ఆంధ్ర ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, ఎన్. జి. ఓ.లు, న్యాయవాదులు, డాక్టర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, మేధావులు ఆంధ్ర ఉద్యమానికి మార్గదర్శకులై మరింత పట్టుదలతో నిరాఘాటంగా సాగిస్తూ ఎంతటి మహోత్తర త్యాగాలకైనా సిద్ధమై పోరాటాన్ని నిర్వహించవలసినదిగా నేను అభ్యర్థిస్తున్నాను. అంతిమ లక్ష్యం నెరవేరేవరకు క్రమశిక్షణతో, శాంతియుతంగా నిర్వహించవలసినదిగా విజ్ఞప్తి గావిస్తున్నాను.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: పోలీసు కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు సహాయమూ నెయ్యి రూపాయలు చొప్పున, గాయపడిన లేదా వికలాంగులైన వారి కుటుంబాలకు రు. 250 నుంచి రు. 500వరకు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినదని లోక్‌సభలో దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

తెనాలి తాలూకా ఎన్. జి. వో. ల సంఘ నిర్ణయాలు

తెనాలి, ఫిబ్రవరి 22 : తెనాలి తాలూకా ఎన్. జి. ఒ. ల సంఘం సర్వసభ్య సమావేశం జె. సి. ఎ. కన్వీనరు శ్రీ టి. సాంబశివరావు అధ్యక్షతను నిన్న ఉదయం స్థానిక ఎన్. జి. ఒ. హాలులో జరిగింది. 100 మంది సభ్యులు హాజరైన ఈ సమావేశంలో సమ్మెను కొనసాగించడానికితీర్మానించారు. సమ్మె విరమణ అంటూ వెలువడినవార్తలను ఖండించారు. సహాయ కార్యక్రమాలకూను రాజకీయ సంఘాలతో కలసి రిలీఫ్‌కమిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. నాలుగవ తరగతి ఉద్యోగులకు తాత్కాలిక సహాయం నిమిత్తం రు. 2000లు ఇవ్వడానికి కూడా తీర్మానించారు.

మాచెర్ల కాల్పులోని మృతులకు సాయం

శ్రీమతి గద్దె కృష్ణకుమారిగారిచే

గుంటూరు, ఫిబ్రవరి 22: గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా మాచెర్లలో ఈ నెల 12 న జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన శ్రీ టి. ఏసుదాసు కుటుంబానికి రు. 216 లు, శ్రీ కంపాలరహెంద్రిహెరాల్డ్ కుటుంబానికి రు. 116 లు ఆర్థిక సహాయాన్ని గుంటూరు మహిళా సంఘం కన్వీనరు శ్రీమతి గద్దె కృష్ణకుమారిగారు స్వయంగా వెళ్లి అందజేశారు.

మాచెర్ల మండల అధ్యక్షులు శ్రీ నల్లపాటి కోటయ్య, సర్‌పంచ్ శ్రీ రామరాజుగారు, ఎన్. జి. ఒ. నాయకులు, గ్రామ పెద్దలు కొన్ని వందల మంది శ్రీమతి కృష్ణకుమారి వెంట వెళ్లి ఈ సహాయాన్ని ఆ కుటుంబాలకు అందజేసి, వారికి ధైర్యం వచనాలు చెప్పారు.

ఉస్మానియా

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం (1971 పట్టభద్రులకు) ఏప్రిల్ నెలలో జరుగుతుంది. తేదీల వివరాలు వగైరాలు తరువాత ప్రకటిస్తారు.

లోక్‌సభలో స్వరన్‌సింగ్ హామీ

లండన్‌లో భారత హైకమిషన్ భద్రతకు గట్టి చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: లండన్‌లో గత మంగళవారం నాడు భారత హైకమీషన్‌పై జరిగిన దాడి సంఘటనపై ద్యాప్తులో బ్రిటిష్ అధికారులకు తోడ్పడేందుకు భారత్‌నుంచి ఇద్దరు సీనియర్ అధికారులు నిన్న రాత్రి లండన్ బయలుదేరి వెళ్లారని నేడు లోక్‌సభలో విదేశాంగమంత్రి శ్రీ స్వరన్ సింగ్ తెలియజేశారు.

భారత హైకమిషన్ కార్యాలయంపై పాక్ దుండగులు దాడి చేశారని, ఈ కార్యాలయం భద్రతకు భారత ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదని ఆయన చెప్పారు.

ఈ నెల 20 వ తేదీ ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సాయుధులైన దుండగులు భారత హైకమీషన్ కార్యాలయంలో చొరబడి అప్పుడే పనిలోకి వచ్చిన కొందరు ఉద్యోగులను బంధించడానికి ప్రయత్నించి ఆయుధాలతో బెదరించి కొట్టారని, ఆఫీసు గార్డు ఒకరు దుండగులపై కలియబడినప్పుడు సంఘర్షణలో గాయపడ్డాడని శ్రీ సింగ్ వివరించారు.

దుండగులు ముసుగులు వేసుకున్నారు. ఇద్దరు దుండగులు ఇద్దరు ఉద్యోగులను కట్టివేశారని సింధ్వారం తాలాలు ఇవ్వమని బెదరించారని, ఇంతలో ఒక ఉద్యోగి బయటకు తప్పించుకు పోలు పోలీసులకు ఫిర్యాదు చేశారని, వెంటనే పోలీసులురాగా దుండగులకు, పోలీసులకు మధ్య కాల్పులు జరుగగా ఇద్దరు దుండగులు మరణించారని మరొక దుండగుడు గాయపడి పట్టుబడ్డాడని ఆయన తెలిపారు.

దుండగుల దాడికి కారణాలు తెలియలేదన్నారు.

యుద్ధ ఖయిదీల విడుదల సమస్యను అంతర్జాతీయ సమస్యగా చేసేందుకు పాకిస్తాన్ ఇటీవల భారత్ విద్వేష ప్రచారాన్ని ఎక్కువ చేసిందని ఈ విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా వుండాలని శ్రీ నవల్‌గుప్తా హెచ్చరించారు.

ఇలాంటి చర్యల వల్ల యుద్ధ ఖయిదీల సమస్యపై చర్చలలో సత్ఫలితాలు రావని స్వరన్‌సింగ్ అన్నారు.

న్యాయవాదుల అరెస్టుపై రామమూర్తి ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 22: "విజయవాడ గిద్దలూరు ఇతర ప్రాంతాలలో న్యాయవాదులను డెటిన్యూలుగా అరెస్టు చేయడాన్ని న్యాయవాది కార్యాచరణ సంఘాధ్యక్షులు శ్రీ ఎం. వి. రామమూర్తి ఖండిస్తున్నారు. గుంటూరు న్యాయవాది శ్రీ జాపూడి యజ్ఞనారాయణ, కడప న్యాయవాది శ్రీ ఎస్. సి. గంగిరెడ్డిలపై అబద్ధపు కేసులు బనాయించడాన్ని, ఆంధ్ర న్యాయవాది కార్యాచరణ సంఘ కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీమోహన్‌ను డెటినూగా అరెస్టు చేయడాన్ని నిరసించారు. న్యాయవాది వర్గాన్ని శత్రువుగా దమన చర్యలద్వారా ప్రభుత్వం అణచివేయజాలదన్నారు.

కావలిలో పికెటింగ్ : ఇద్దరి అరెస్టు

కావలి, ఫిబ్రవరి 22 : కావలిలో ఎన్. జి. ఒ.లు నిన్న తమ సంఘాధ్యక్షుడు శ్రీ ఆచుయ్య నాయకత్వాన ఆర్. డి. ఒ. ఆఫీసు వద్ద పికెటింగ్ జరిపారు. ఇద్దరు అరెస్టులు నారు.

పరిశ్రమలకు హెచ్చు విద్యుత్

ఆరుగురు తెలంగాణా ఎం. ఎల్. ఏ. ల ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : తెలంగాణా కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీయుతులు ఎన్. జైపాల్‌రెడ్డి, కె. రాంరెడ్డి, పి. కిషన్‌రావు, గద్దన్న, ఎన్. వెంకటేశ్‌గార్లు గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌ని కలుసుకుని విద్యుత్ కొరత కాలంలో నిస్సహాయులైన రైతులను కాదని పారిశ్రామికులు హెచ్చుగా విద్యుత్ సప్లయి పొందడాన్ని గురించి ఉన్నతాధికార సంఘం దర్యాప్తు జరిపించాలని కోరారు. ఈలోగా ఎండిపోతున్న పంటల కోసం విద్యుత్ సప్లయిలు పెంచాలని కూడా కోరారు.

—:o:—

సూర్యాపేటలో పాలశీతల కేంద్రం ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : సూర్యాపేటలో రు. 13 లక్షలు ఖర్చుతో కొత్తగా పాలశీతల కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ కేంద్రం పాలకరణ శక్తి రోజుకు 12,500 లీటర్లు. సూర్యాపేట చుట్టు పట్ల 35 పాల్లకు పాలసేకరణ సహాయం జరగ గలదు.

ఇందిరాగాంధి, భుట్టో సమావేశానికి ప్రస్తుతం ఆస్కారం లేదు: స్వరన్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో మధ్య ఏలాంటి ఇష్టాగోష్ఠి సమావేశానికి అవకాశం లేదని నేడు లోక్‌సభలో విదేశవ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ తెలిపారు.

శ్రీ పిలూమోడీ (స్వతం) అడిగిన ప్రశ్నకు శ్రీ స్వరన్‌సింగ్ జవాబిస్తూ, ఇలాంటి ఇష్టాగోష్ఠి సమావేశాల వల్ల ప్రస్తుత పరిస్థితులలోను, ఉభయ దేశాల మధ్య అవరిష్కృతంగా ఉన్న సమస్యల దృష్ట్యాను ఏలాంటి ఫలితాలు ఉండవన్నారు.

నాయకులిరువురు కలిసికొన్న ప్రతిదఫా అధినాయక సమావేశమే ఎందుకు కావలసి ఇష్టాగోష్ఠి సమావేశం కూడదా అని శ్రీ పిలూమోడీ ప్రశ్నించారు. ఆయన ఈ మధ్య ఇస్లామాబాద్‌లో శ్రీ భుట్టోను కలిసికొన్నారు.

శ్రీ స్వరన్‌సింగ్ జవాబిస్తూ, ఏ పేరు పెట్టినా, రెండు ప్రభుత్వాల అధినేతల మధ్య జరిగేది అధినాయక సమావేశమే అవుతుందని శ్రీ పిలూమోడీవిల్లి శ్రీ భుట్టోను కలిసికొనవచ్చు గాని, భారత ప్రధాని మాత్రం అలా చేసే వీలు లేదని అన్నారు. అధికారుల స్థాయి, మంత్రుల స్థాయి వంటి దశలవారీ సమావేశాలలో తగిన ప్రాతిపదికను రూపొందించేవరకు అధినాయక సమావేశానికి అవకాశం లేదన్నారు.

అంతకు ముందు శ్రీ భగవత్‌జా ఆజాద్ ప్రశ్నకు శ్రీ స్వరన్‌సింగ్ జవాబిస్తూ, ఉభయ దేశాలమధ్య సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ దేశాల అధినాయకులు సమావేశం కావడం మంచిదని శ్రీ భుట్టో ఒక లేఖలో సూచించారే గాని అది ఆహ్వానం కాదన్నారు.

నెల్లూరు జిల్లా 4వ తరగతి సిబ్బంది సమ్మె విరమించరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ఈ నెల 25 వ తేదీ తర్వాత నెల్లూరు జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగులు సమ్మె విరమించి పనులకు హాజరవుతారని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. భద్రయ్య ఖండించారు.

ఎన్. జి. ఒ. ల సంఘం నుండి సహాయం అందని, సమ్మె చేస్తున్న ఉద్యోగులు సంయుక్త కార్యాచరణ సమితిని సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చునని ఆయన అన్నారు. అయితే ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి నిర్ణయాన్ని కాదని, నాల్గవతరగతి సిబ్బంది సమ్మె విరమించే ప్రశ్న లేదని శ్రీ భద్రయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్ర, తెలంగాణా నాయకులతో అధిష్ఠానవర్గం చేయ మళ్లీ చర్చలు

శ్రీ సుబ్బారెడ్డికూడా పాల్గొనే అవకాశం : అభిప్రాయ సేకరణకు కేంద్రం సమ్మతిస్తే ఉద్యమం నిలిపివేత : వేర్పాటువాదుల సంసిద్ధత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : ఆంధ్రప్రదేశ్ విభజన కోర్కెవల్ల ఉత్పన్నమయిన సంక్లిష్ట పరిస్థితిని పరిష్కరించడంకోసం ఆంధ్ర, తెలంగాణా నాయకులతో కాంగ్రెస్ అధిష్ఠానవర్గం త్వరలోనే మరోవిడత చర్చలు జరిపే అవకాశాలు కన్పిస్తున్నాయి.

ఈ చర్చలలో పాల్గొనడానికి వేర్పాటువాద ఆంధ్ర నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అంగీకరించవచ్చుననే సూచనలుకూడా కన్పిస్తున్నాయి.

సమస్య ఎలా పరిష్కార మవుతుందో ఎవరూ చెప్పలేక పోతున్నారు. అయితే వేర్పాటువాదుల శిబిరంలో మాత్రం కొంతసడలింపు ధోరణి కన్పిస్తున్నది. గోవాలో మాదిరిగా వో ఏడాది తర్వాత అభిప్రాయ సేకరణకు కేంద్రం ఒప్పుకొన్నట్లయితే ఉద్యమాన్ని నిలిపివేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్న సంగతిని వేర్పాటు వాదుల ప్రతినిధులు "ప్రయివేటుగా" పేర్కొంటున్నారు.

ఇదిలా ఉండగా గాలివాటు ఎటు ఉన్నదో తెలుసుకోడానికి సమైక్యవాదులు సహా అనేకమంది ఆంధ్ర తెలంగాణా నాయకులు ఇక్కడకు వస్తున్నారు.

కాకినాడలో న్యాయవాద సంఘం సెక్రటేరియట్ సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 22 : ఆంధ్ర న్యాయవాది కార్యాచరణ సంఘాధ్యక్షులు శ్రీ ఎం. వి. రామమూర్తి యిలా ప్రకటిస్తున్నారు:—

"ఆంధ్ర న్యాయవాది సంఘ సెక్రటేరియట్ సమావేశము కాకినాడ న్యాయవాది సంఘ భవనంలో 23వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు జరుగును. సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు విధిగా హాజరు కావలెనని కోరుచున్నాను."

సత్యాగ్రహులపై లాటీఛార్జీ : లచ్చన్న నిశితవిమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 22 : ఆంధ్రకేంద్ర కార్యాచరణసమితిలధ్యక్షవర్గ సభ్యులు, ఆంధ్ర ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టు లచ్చన్న విజయవాడ, గుంటూరులలో జరిగిన లాటీ లాఠీలను ఖండిస్తూ యిలా ప్రకటించుచున్నారు:

గుంటూరులో ఇన్‌కమ్‌టాక్సు, సెంట్రల్ ఎక్సైజు కార్యాలయాలను శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న విద్యార్థి వాయకులు శ్రీ వి. విజయకుమార్ ప్రభృతులపైన, విజయవాడలో ప్రశాంతంగా పికెటింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులపైన, మహిళలు, చిన్న పిల్లలపైన సహితము అమానుషముగా లాటీ ఛార్జీ చేయడాన్ని తీవ్రముగా గర్హిస్తున్నాను.

ఆంధ్రన్యాయవాద కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీ మోహన్, ఆంధ్రసేన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. యల్. నరశింహారావు, జిల్లా యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ రాఘవేంద్ర రావులను అరెస్టు చేయడం, రాజధాని కీరాయికి ఆడపోలీసులను తీసుకువచ్చి మహిళా సత్యాగ్రహులపై తీవ్రముగా, దవుర్జన్యముగా లాటీఛార్జి చేయడమువంటి చర్యలను పెద్దపెట్టున జరిపే పద్ధతిని చూస్తుంటే, పరిజ్ఞత రహితమైన లాటీఛార్జిలతోను, నిర్బంధవిధానాలతోను యీ ఉద్యమాన్ని అణచివెయ్యగలమని ప్రభుత్వ వర్గాలవారు దురభిప్రాయ పడుతున్నట్లుగా కనిపిస్తున్నది. ఇది చాలా పొరపాటని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఇది ముక్కోటి ఆంధ్ర ప్రజానీకపు మానసిక ప్రకోపముతో పాగిపోతున్న ప్రజాస్వామ్యము. ఇటువంటి దుర్మార్గమైన విధానాలు, ప్రజలను రెచ్చగొట్టే కిష్టంపు చర్యలుగానే పరిగణింపబడతాయి. దాని వల్ల ఏర్పడే ప్రమాదకర పరిస్థితులకు, ప్రజా పరివత్తు గాని, ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి గాని బాధ్యులుగారని. ప్రభుత్వమే బాధ్యులని మరియొకసారి హెచ్చరిస్తున్నాను.

ప్రభుత్వం పదేపదే చెపుతున్న లా అండ్ ఆర్డరుపైన వారికి నమ్మకము గౌరవము పురోగమే, శాంతియుతంగా శాసనోల్లంఘన చేసి సత్యాగ్రహులను అరెస్టులు చేసి కేసులుపెట్టి శిక్షించడము వారి కనీస కర్తవ్యమే తప్ప యీ విధంగా నిరాయుధులైన సత్యాగ్రహులను దవుర్జన్యంగా హింసించడం ప్రజలు సహించరని హెచ్చరిస్తున్నాను.

విజయవాడ డివిజన్‌లో ముమ్మరంగా గూడ్సు రైళ్ల రాకపోకలు

విజయవాడ, ఫిబ్రవరి 22: విజయవాడ డివిజన్‌లో గూడ్సు రైళ్ల రాకపోకల ఉధృతం పెరిగింది. కాజీపేట— విజయవాడ— మద్రాసు విభాగంలో లోగ్గు తదితర విద్యావసర వస్తువులతో 51 గూడ్సు రైళ్ళు నడిచేయి. విజయవాడ వాల్తేరువిభాగంలో నిన్న అయిదు రైళ్ళు ఈ రోజు 10 గూడ్సు రైళ్ళు నడిచాయి. మద్రాసు— హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను, గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను పునరుద్ధరించాలని రైల్వే బోర్డు నిర్ణయించింది.

కంభంవద్ద రైలు వంతెనకు నిప్పు

కంభం— తెర్లపాడు మధ్య కొంతమంది ఉద్యమకారులు 70 వ నెంబరు గల బ్రిడ్జికి కిరసనాయిలు గడ్డి తీసుకు వచ్చి నిప్పు పెట్టారు. దగ్గరలో నే ఉన్న పెట్రోలు పంపు చూసి నిప్పు అర్పివేశాడు. బ్రిడ్జి ఏమీ దెబ్బతినలేదు.

గుడిపాడు— మోటూరు మధ్య 7 వ నెంబరు, 8 వ నెంబరు బ్రిడ్జికి కొండలు పగులగొట్టి మందును పెట్టి పేల్చారు. కాని బ్రిడ్జి ఎక్కువ దెబ్బ తినలేదు. రైలు రాకపోకలకు ఏమీ ఆటంకము కలుగలేదు.

పర్లపాడులో కొంతమంది ఉద్యమకారులు రిలే బాక్సును పగులగొట్టి దాంలోని ఖరీదు గల 5 రిలేసామానులు ఎత్తుకు పోయారు.

అరెస్టయినవారికి ఉచిత న్యాయ సహాయానికై విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 22: ప్రత్యేక రాష్ట్ర సాధనకు సాగుతున్న ఉద్యమంలో తురుకునా పాల్గొంటున్న వారిని ప్రభుత్వం దొంగ కేసులు బనాయించి, చట్ట వ్యతిరేకంగా అరెస్టు చేసి, శాంతియుతంగా సాగుతున్న ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తున్నందున అరెస్టయిన వారిని ఆంధ్ర ప్రాంతంలోని న్యాయవాదులు, ముఖ్యంగా హైకోర్టు న్యాయవాదులు ఉచితంగా న్యాయసంబంధమైన సహాయం చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా కార్యాచరణ సంఘ అధ్యక్షవర్గ సభ్యులు శ్రీయుతులు చిట్టూరి సుబ్బారావు చౌదరి మాజీ ఎం. ఎల్. సీ., వి. వి. ఎస్. శర్మ విజ్ఞప్తి చేశారు.

న్యాయవాదులు, న్యాయవాదుల సంఘాలు దీనికి అంగీకరిస్తూ ప్రకటనలు చేస్తే, వారిని కలుసుకోడానికి వీలు పడుతుందని శ్రీయుతులు చౌదరి, శర్మ పేర్కొన్నారు.

విజయవాడలో

కిరోసిన్ అక్రమ అమ్మకం నిరోధం

విజయవాడ, ఫిబ్రవరి 22: నిన్న మధ్యాహ్నం విజయవాడ—1 ఆంధ్ర సేన సభ్యులు కొత్తపేటలోని రెండు సెంటరులలో కిరోసిన్ అమ్మకం నిరోధించి కంట్రోల్ రేటుకు అక్రమ సుమారు 200 మందికి కిరసనాయిలు అమ్మించారు.

వ్యవసాయాభివృద్ధికై ఆసియాదేశాల మధ్య సహకారం

శ్రీ ఫకరుద్దీన్ ఆలీ అహ్మద్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : ఆసియా దేశాలు పరస్పర ప్రయోజనాల కోసం వ్యవసాయ రంగంలో సహకరించుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌ఆలీ అహ్మద్ ఆసియా దేశాలవారికి విజ్ఞప్తి చేశారు.

ఆసియాదేశాలలో వ్యవసాయ పరిశోధన మహాసభకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా చెప్పారు. ఈ మహాసభకు 400 మంది శాస్త్రజ్ఞులు వచ్చారు. ప్రత్యేక ఆహ్వానితులుగా అమెరికా, బ్రిటన్, ఐర్లాండ్ దేశాల శాస్త్రజ్ఞులు కూడా వచ్చారు.

కుటుంబనియంత్రణ, పోషకాహారం సమస్య అతోపాటు వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలపైకూడా ఈ మహాసభలో చర్చిస్తారు.

గత కొన్ని సంవత్సరాలలోనూ భారత దేశం వ్యవసాయ పరిశోధనలో పేర్కొనదగిన అభివృద్ధి సాధించబడిందని, ఆసియా దేశాల మధ్య సహకార ప్రాతిపదికపై వ్యవసాయరంగం అభివృద్ధి చేయబడాలని శ్రీ ఫక్రుద్దీన్‌ఆలీఅహ్మద్ పేర్కొన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ఎస్. ఎస్. సి. (10వ తరగతి) పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ నెల చివరి వారంలో జరగగలవని గవర్నమెంటు పరీక్షల డిప్యూటీ కమిషనర్ శ్రీ పై. వి. సుబ్బయ్య నిన్న ప్రకటించారు. పరీక్షల తేదీలు, షెడ్యూలు వగైరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

తెలంగాణాలో ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వ అంచనాలు

—శ్రీ రామకృష్ణారెడ్డి ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22: తెలంగాణా జిల్లాలలో సమ్మె చేస్తున్న ఉద్యోగులలో 59 శాతం మంది తిరిగి పనులలోకి వచ్చారని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన నిజం కాదని తెలంగాణా ఉద్యోగుల సంఘాల కార్యాచరణ సంఘం కన్వీనరు శ్రీ కె. రామకృష్ణారెడ్డి నేడొక ప్రకటనలో తెలియజేశారు.

జిల్లాలలోను, తాలూకాలలోను సమ్మె చేస్తున్న ఉద్యోగులలో ఎవరూ పనులకు వెళ్లలేదని ఆయన ప్రకటించారు.

ఉపాధ్యాయులు సమ్మె విరమించి పాఠశాలలకు వెళ్లారని, దీన్ని ఆధారం చేసుకుని పై విధంగా ప్రభుత్వం ప్రకటించి ప్రజలను పెడత్రోవ పట్టిస్తున్నదని ఆయన విమర్శించారు. గెజిటెడ్ ఉద్యోగులు, స్కీవర్కర్లు, హాట్‌మన్‌లు, క్యాషువల్ పనివారు పనులకు హాజరు కావడాన్ని కూడా లెక్కచేసి ప్రభుత్వం సమ్మె చేస్తున్న ఉద్యోగులను గందరగోళపరుస్తున్నదని శ్రీ రెడ్డి అన్నారు.

ఆంధ్ర, తెలంగాణాలలో హైకోర్టు ఉద్యోగులు 21 మంది, విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు 22 మంది సమ్మె చేస్తున్నందుకు ఆయన హర్షం తెలిపారు.

మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నల్గొండ నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ జిల్లాలలో నూటికి నూరు మంది సమ్మెలో వున్నారని, ఖమ్మం మెదక్ జిల్లాలలో 95 శాతం మంది సమ్మె చేస్తున్నారని ఆయన ప్రకటించారు.

జంటనగరాలలో నేటికీ సమ్మెలో వున్న వారి వివరాలు:

రెవిన్యూబోర్డు— 70 శాతం, రెవిన్యూ బోర్డు (కమర్షియల్ టాక్స్)— 99 శాతం సివిల్ సప్లయిస్ కమిషనర్ — 60 శాతం, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్—70 శాతం, చీఫ్‌ఇంజనీరు (జనరల్)—50 శాతం, చీఫ్ ఇంజనీరు (ప్రజారోగ్యం)— 95శాతం.

చీఫ్ ఇంజనీరు (రోడ్లు, భవనాలు)— 90 శాతం చీఫ్ ఇంజనీరు (పోచంపాడు)— 90. పరీక్షల శాఖ కమిషనర్— 90. వ్యవసాయశాఖ డైరెక్టర్— 50. పశుసంవర్ధక శాఖ డైరెక్టరు— 90. ధర్మాదాయశాఖ కమిషనర్—99. పరిశ్రమల శాఖ డైరెక్టర్—80. వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరు—50. సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు—100. టవున్‌ప్లానింగ్ డైరెక్టరు—98. సహకారశాఖ— 95.

రాష్ట్ర రవాణాశాఖ—80. రీజినల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ— 90. సూపరింటెండింగ్ ఇంజనీరు (మెకానికల్, వర్క్సుషాప్ సర్కిల్)— 50.

పి. డబ్ల్యు. డి. వర్క్సుషాప్—100. సెంట్రల్‌మెకానికల్ యూనిట్ (పి. డబ్ల్యు. డి.)— 80. హైదరాబాద్ వాటర్‌వర్క్స్— 95. ఆటవీశాఖ— 96. మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరు— 90. హౌసింగ్‌బోర్డు—90 శాతం.

ఖజానా, ఎక్కౌంట్లు డైరెక్టరు— 60. ఆంధ్రప్రదేశ్ పాట్నుపుస్త కముద్రణాలయం—100 శాతం. విద్యాశాఖ డైరెక్టరు—100 . డి. ఇ. ఒ. (హైదరాబాద్ సిటీ)—100. గిరిజన సంక్షేమ శాఖడైరెక్టరు—50. మార్కెటింగ్ డైరెక్టరు— 50. హైకోర్టు— 95. కేంద్ర సర్వీసుల కార్యాలయం—95. ట్రావెల్స్ సర్వే పార్టీ— 75. కలెక్టరేట్‌ల్యాండ్ రికార్డులు— 85. హైదరాబాద్ కలెక్టరుకార్యాలయం—100. పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం—50 శాతం.

—:o:—

కొయ్యల గూడెంలో

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 22 : కొయ్యలగూడెంలో 19 వ తేదీన బంద్ జరిగింది. హోటల్సు, ఆఫీసులు, బ్యాంకులు అన

ఆంధ్రోద్యమంపై లోక్‌సభలో విమర్శ

ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు జేసే ఎత్తుగడ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ఎన్నికలలో పరాజయం పొందిన రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి చెడుపేరు తీసుకురావాలనే లక్ష్యంతోనే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అల్లరులను రెచ్చగొడుతున్నాయని లోక్‌సభలో నిన్న కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. కె. సిన్హా ఆరోపించారు.

పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించినందుకు రాష్ట్రపతికీధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సభలో ప్రతిపాదిస్తూ, అల్లరులను రెచ్చగొట్టే యీ పార్టీలు సామాన్య మానవుడి శ్రేయస్సును కోరటం లేదని కూడ విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటం, దవర్జన్యాలను శ్రీ సిన్హా అతి నిశితంగా విమర్శిస్తూ, వీటిని విడనాడి, మమ్యలను చర్చించ్దారా పరిష్కరించుకోవాలని కోరారు.

దేశంలో ఆహార రంగంలోను తదితర రంగాలలోను కష్టాలను ఎదుర్కొంటుంటే యీ పరిస్థితులను ఆధారం చేసుకుని ప్రతిపక్షాలు రాజకీయంగా లాభాలు పొందాలని చూస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

సంవర్ధ ప్రణాళికలో జిల్లాలను యూనిట్‌లుగా తీసుకొనాలనీ, ప్రతి వెనుకబడిన జిల్లాను అభివృద్ధిచేయటానికి 25 కోట్ల తో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలనీ ఆయన కోరారు.

సి. పి. ఐ. వర్గ వాయకుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్త ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ విభజన కోర్కెను ప్రభుత్వం అంగీకరించరాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగితే దేశంలోని అన్ని రాష్ట్రాలలోను వేర్పాటు ఉద్యమాలు పొగుతవని ఆయన అన్నారు.

దేశంలో ధరలు, నిరుద్యోగం పెరిగిపోతున్నదని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ తమ ప్రసంగంలో పేర్కొంటూ, యీ పరిస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని తీవ్రంగా విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిని, మామూలు పరిస్థితులను నెలకొల్పవలసిందిగా ఆ ప్రాంత ప్రజలను కోరుతూ, రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను కాంగ్రెస్ సభ్యుడు శ్రీ విఠల్ గాడ్గిల్ ప్రారంభించారు.

రాష్ట్రపతి సమస్యపై చర్చలు జరగటానికి ముందు మామూలు పరిస్థితులు నెలకొనాలని కూడా ఆయన అన్నారు.

గంగా—కావేరి జలమార్గ నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని, దానివలన దేశానికి ఎంతో ప్రయోజనం కలదని గూడా శ్రీ గాడ్గిల్ అన్నారు.

రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని శ్రీ గాడ్గిల్ ప్రతిపాదించగా శ్రీ హెచ్. డి. మాలవ్య (కాం) బలపరిచారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఉద్యమంలో దాపుడు ధనం, విదేశీ ధనం పాత్ర వున్నదేమో తెలుసుకొనాలని శ్రీ మాలవ్య తమ ప్రసంగంలో కోరారు.

తీర్మానానికి ప్రతిపక్ష సభ్యులు మొత్తం 300 కు పైగా సవరణలు ప్రతిపాదించారు.

ప్రధాని కుమారునికి 300 ఎకరాల స్థలం

సంస్థా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ టి.ఎన్. సింగ్ ప్రసంగిస్తూ హర్యానా ముఖ్యమంత్రిపై 100 మంది పార్లమెంటు సభ్యులుఅవినీతి ఆరోపణలను చేసినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవలేదని అన్నారు. అన్నిరకాల నిబంధనలను అతిక్రమించి హర్యానాలో 300 ఎకరాలు సేకరించారనీ, ఈ విషయంలో ప్రధాని కుమారుని పేరు బాగా వినబడుతున్నదని శ్రీ సింగ్ అన్నారు.

సభలో వున్న ప్రధాని ఈ సమయంలో "ఈ విషయంలో వాస్తవం ఏమీలేదు. దీనిని గురించి పలుమార్లు చర్చ జరిగింది' అనటం వినిపించింది.

ఆంధ్రలో జరుగుతున్న ఉద్యమంలో సామాన్య మానవునికి ఆసక్తిలేదని శ్రీ బ్రహ్మానంద పాండ ఆనగా ఆయనను శ్రీ మాతల పాటి జోసెఫ్ గట్టిగా సవాలు చేశారు.

ప్రత్యేక వాదులను ప్రతిఘటించేవారికి ప్రభుత్వం గట్టిగా సహాయం చేయాలని గూడా శ్రీ పాండ్ గట్టిగా కోరారు.

సంస్థా కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. ఎన్ సింగ్ ప్రసంగిస్తూ రాష్ట్రపతి ప్రసంగాన్ని విమర్శించారు. దేశంలో అంతా నవ్యంగా వున్నదన్న భావం యీ ప్రసంగం కలుగచేస్తున్నది. ఆంధ్ర, ఒరిస్సా పశ్చిమబెంగాల్ ఉత్తరప్రదేశ్‌లలో సమ్మెలు జరుగుతున్నాయి అని శ్రీ సింగ్ అన్నారు.

—:o:—

పాలసేకరణ ధర లీటరుకు 18 పైసలు పెంపు

హైదరాబాదు, ఫిబ్రవరి 22 : రాష్ట్రప్రభుత్వం పాల ఉత్పత్తిదారులకు లీటర్ పాలకు అదనంగా 18 పైసలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార వర్గాల ద్వారా నిన్న ఇక్కడ తెలియ వచ్చింది.

ఇప్పుడు ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతంలో సేకరిస్తున్నపాలకు లీటరుకు రూ 1—25ను తెలంగాణాలో లీటరుకు రూ 1—04 లను చెల్లిస్తోంది. ఇకపై ఆంధ్ర ప్రాంతంలో లీటరుకు రూ 1—43ను తెలంగాణాలో రు. 1—22ను చెల్లించుతుంది.

ఆంధ్రసేన నాయకుల అరెస్టు

గుంటూరు ఆంధ్రసేన నిరసన

గుంటూరు, ఫిబ్రవరి 22:

గుంటూరు ఆంధ్రసేన అర్గనైజర్ శ్రీ భోగాది వెంకట్రాయుడు ఒక ప్రకటనలో ఆంధ్రసేన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి.ఎల్. నరసింహారావును, శ్రీ కొల్లి రాఘవేంద్రరావును అరెస్టు చేయడాన్ని నిరసించారు. లక్ష్య సాధనకు పోరాడుతున్న లక్షలాది సింహాలను పోలీసులు రెచ్చగొడుతున్నారని ఆయన హెచ్చరించారు.

ఆంధ్రసేన నాయకుల నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 22 : ఆంధ్రసేన కేంద్ర సలహా సంఘ సభ్యులు శ్రీ నెక్కంటి వెంకట్రావు, శ్రీ ఎం. జి. కృష్ణారెడ్డి, కోశాధికారి గడ్డిపాటి రామమూర్తి ఈ క్రింది ప్రకటన చేశారు:—

నిన్న ఉదయం సంగ్రామ్ హౌస్ సెంటరులో ఆంధ్రసేన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎల్. నరసింహారావుగారిని నిర్బంధించారు. ఆంధ్రసేన కేంద్ర కార్యవర్గ సభ్యులను జిల్లాలలోని అధ్యక్ష కార్యదర్శులను మూకుమ్మడిగా అరెస్టు చేయటం పట్టమా నిరసన తెల్పుచున్నాము.

ప్రభుత్వం ఈ నిర్బంధ పద్ధతుల ద్వారా ఆంధ్రసేన సభ్యులలో గల ఉత్సాహాన్ని ఉద్రేకాన్ని అణచజాలరని హెచ్చరిస్తున్నాము".

పోలీసు అత్యాచారాలు ఖండన

21వ తేదీన ఆర్. టి. సి. బస్ డిపో ఎదుట విజయవాడ పట్టణ ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ కొల్లి రామచేంద్రరావు ఆంధ్రసేన కేంద్ర కార్యవర్గం, సహాయ కార్యదర్శిని కుమారి కొత్తపల్లి సమతాదేవి గార్ల ఆధ్వర్యాన శాంతియుతంగా పికెటింగు జరుపుతుండగా, పోలీసువారు, సి. ఆర్. పి. సహాయంతో లాటీచార్జీ చేశారు. కొల్లి రాఘవేంద్రరావును విపరీతంగా కొట్టారు. ఆంధ్రసేన మహిళా విభాగం కార్యకర్తలు అడ్డుపడగా కొత్తపల్లి పోలీసు మహిళా శాఖలో తీసుకున్న ఆడ పోలీసులు లాటీచార్జీ చేశారు. కేంద్ర కార్యవర్గము సహాయ కార్యదర్శిని కుమారి సమతాదేవిని కొట్టారు.

పోలీసు అధికారులు ఆంధ్రసేన నాయకులు కార్యకర్తలపై ఈ దవర్జన్యకాండ కొనసాగించివట్లయితే రాగల పరిణామాలను అనుభవించగలరని హెచ్చరిస్తున్నాము".

ప్రధానితో శ్రీ అంజయ్య మంతనాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీమంత్రి, ప్రముఖసమైక్యవాది శ్రీ టి. అంజయ్య నిన్న ఇక్కడ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలగురించి తెలియ జేశారు.

శ్రీ అంజయ్య ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులందరి మధ్య సమైక్యాన్ని పాదించడానికి కేంద్ర నాయకులు చర్యలు తీసుకోవలసి ఉన్నదని తాను ప్రధానికి చెప్పామన్నారు. కాంగ్రెసువాదులలో ఆనైక్యత వల్లనే పార్టీలోని వారిమధ్య ఆపసోపాలు వచ్చి విచ్ఛిన్నకర శక్తులకు ప్రాధ్యం లభించినదని కూడా తాను చెప్పినన్నారు.

శ్రీ అంజయ్య హాంకాంగ్ పర్యటన సమయ మంత్రులు శ్రీ కె. సి. పంత్ శ్రీ రామ్‌నివాస్ మీర్ధాను కూడా కలసుకున్నారు.

—:o:—

తన సతీమణికి నోటీసు: కడప కలెక్టరు చర్య

కడప, ఫిబ్రవరి 22: పోలీసు దళంలోకి తీసుకొనబడిన 15 మంది మహిళలకు నివాసం కల్పించడానికి కడప మహిళా సమాజం భవనాన్ని జిల్లా కలెక్టరు నిన్న స్వాధీనం చేసుకున్నారు.

సమాజం అధ్యక్షురాలైన తమ సతీమణికి జిల్లా కలెక్టరు నోటీసులు జారీ చేసి ఆ భవనాన్ని కలెక్టరు స్వాధీనం చేసుకున్నారు.

మహిళా సమాజం నిన్న జరిపిన తీర్మానంలో కలెక్టరు చర్యను తీవ్రంగా విమర్శించారు.

జిల్లా కలెక్టరు ఎన్. జి. ఓ. భవనాన్ని స్వాధీనం చేసుకున్నందుకు నిరసనగా వెంనున్న పట్టణంలో అనేక దుకాణాలను మూసివేశారు.

గుంటూరులో హౌసింగ్ కాలనీకి శంకుస్థాపన

గుంటూరు, ఫిబ్రవరి 22 : గుంటూరు శివమాగర్‌లో కోపరేటివ్ హౌసింగ్ కాలనీకి ఈ నెల 15వ తేదీన రాష్ట్ర కోపరేటివ్ హౌసింగ్ సొసైటీల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ. విశ్వనాథరావు శంకుస్థాపన చేశారు. సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. వి. మోహన్, డైరెక్టర్ శ్రీ వి. ఆర్. కె. వరప్రసాద కూడా హాజరయారు. ఈ కాలనీలో 325 గృహాలు నిర్మిస్తారు. ఇందుకు సమాఖ్య వారు ఇంతవరకు 43 లక్షల రూపాయల ఋణాన్ని మంజూరు చేశారు. కాలనీ నిర్మాణానికి మొత్తం ఒకకోటి రూపాయలు అవుతుందని రాష్ట్రంలోకల్లా ఇదే పెద్ద కాలనీ అవుతుందని శ్రీ కె. కృష్ణకిషోర్ (కాలనీ నిర్మాణ సంఘం అధ్యక్షులు) తెలిపారు.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆంధ్రులకు విజయం తథ్యం

బందరు సభలో ఫెర్నాండెజ్ ప్రసంగం

మచిలీపట్నం, ఫిబ్రవరి 22 : భారత సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ వెన్నతెల్లవారుఝామున ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, ప్రత్యేకరాష్ట్ర సాధనకై సాగిస్తున్న ఉద్యమంలో ఆంధ్రులు విజయం సాధించితీరుతారన్నారు.

"కాంగ్రెసువారు ఈ ఉద్యమంలో ఆశ్చర్యకరం ఉండక పోవచ్చు. వారంతా త్వరలోనే ఉద్యమాన్ని వదలి పోవచ్చు. అయినా సమైక్యంగా నిలబడి సుదీర్ఘ పోరాటానికి ఆయత్తమవండి" అని ఆయన ప్రజలను హెచ్చరించారు.

సమస్యకు పరిష్కారాన్ని అన్వేషించకపోగా, ఈ ఉద్యమాన్ని సి.ఆర్.పి. ద్వారా, సైన్యం ద్వారా అణచివేయాలన్న ఇందిరా ప్రభుత్వ దోరణిని గర్హిస్తూ ఆయన ఇలా అన్నారు.

"మీ పట్టణాలన్నీ సి.ఆర్.పి., సైన్యంతో నిండి ఉండటం చూశాను. యువకులు, పిల్లలు కాల్పులలో చనిపోవడం విన్నాను. ఆ అమరవీరులందరకూ నా జోహార్లు, మీ మనుగడకు మీరు పోరాడుతూఉంటే శ్రీమతి గాంధి, మిమ్మల్ని అణచడానికి సి.ఆర్.పి.ని సైన్యాన్ని పంపుతోంది. సి. ఆర్. పి. వాళ్లు మిమ్మల్ని కాల్చి చంపుతున్నారు. జైళ్లలో కుక్కుతున్నారు. ఏదైనా పోరాటం ఉన్నప్పుడు గాని, తనలోఉన్న ఉత్తమగుణం బయల్పడదని శ్రీమతి ఇందిర అన్నారు. ఇదేనా ఆమెఉత్తమ గుణం" అని ఫెర్నాండెజ్ అన్నారు.

ఆంధ్రులు సాగిస్తున్న ఈ ఉద్యమానికి, ఇటీవల బంగ్లాదేశ్ ప్రజలు సాగించిన పోరాటానికీ పోలికలు కన్పిస్తున్నాయంటూ "పాకిస్తాన్‌లో బంగ్లాదేశ్ ప్రజలు ద్వితీయశ్రేణి పౌరులుగా ఉండటానికి ఒప్పుకోలేదు, ఇక్కడ మీ స్వంతరాష్ట్రంలో ద్వితీయశ్రేణి పౌరులుగా మారడం మీరు ఒప్పుకోవడంలేదు. బంగ్లాదేశ్‌వలె మీరూ స్వాతంత్ర్యాన్ని కోరడం లేదు. మీరు కోరుతున్నది ప్రత్యేకరాష్ట్రం మాత్రమే. ఈ ఉద్యమంలో శ్రీమతి ఇందిర వోడిపోయి, మీరు జయించడం తథ్యం" అని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

శ్రీమతి గాంధిని, ఆమె పరిపాలనను గురించి ప్రస్తావిస్తూ, "శ్రీమతి గాంధి సోషలిజాన్ని గురించి గాని ఆమె సామర్థ్యాన్ని గురించి గాని నాకు ఎటువంటి భ్రమలు లేవు, మీకు ఏమైనా భ్రమలు ఉంటే ఉండవచ్చు. నేను ఎక్కడికెళ్ళినా ఆమెగారిని విస్మరించవద్దని భ్రమలు పెంచుకోవద్దని చెబుతున్నాను.

నానాటికి పెరిగిపోతున్న ధరలు, ఆహార కొరత, నిరుద్యోగ ప్రాబల్యం—ఇదే ఈ నాటి పరిస్థితి. శ్రీమతి గాంధికి కావలసినది నినాదాలు, పొగడ్తలు. అలహాబాదులో ఇందుకు విరుద్ధంగా జరిగి నల్లజెండాలు, వ్యతిరేక నినాదాలు వచ్చేసరికి ఆమెకు చిరాకు పుట్టింది. వెంటనే దవర్జన్యం గురించి ప్రస్తావించింది. ఆంధ్రలో ఇటువంటి దవర్జన్యం సాగుతున్నదని, ఆ ఉద్యమం తనకు వ్యతిరేకంగా నడుస్తున్నదని అంటూ, ఆంధ్ర సమస్య పరిష్కారానికి తొడ్పడితే తాను రాజీనామా ఇవ్వగలనని ఆమె అన్నారు. సరిగా ఆ సమయంలో ఢిల్లీలో సమావేశమవుతున్న సోషలిస్టుపార్టీ జాతీయ సంఘం ప్రధాని ప్రకటనను హర్షిస్తూ వెంటనే ఆమె రాజీనామా చేయాలంటూ తీర్మానించింది. ఆమె రాజీనామావల్ల ఒక్క ఆంధ్ర సమస్యేకాదు అనేక సమస్యలు పరిష్కార మవుతాయని అన్నాం. వెంటనే మాట తప్పుకొని దవర్జన్యానికి జంకైనా దొంగేదిలేదని ఆమె అన్నారు" అని ఫెర్నాండెజ్ వివరించారు.

"ఈ ప్రభుత్వ పాలనలో ఆందోళన లేనిదే ఏదీ సాధించలేరు. విద్యార్థులు, ఎన్. జి. వో. లు, ఫ్యాక్టరీ కార్మికులు, మహిళలు, అన్ని వర్గాల యువకులు, అప్రమత్తులై వుండాలి. ఆందోళన అణచివేయడానికి ప్రయోగించే దమనశక్తిని ఎదుర్కొంటూ స్వేచ్ఛ కోసం పోరాడాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అప్పుడే తుది పరిష్కారం కాదు. బానిస బతుకునుండి విముక్తి అసలు పరిష్కారం. ఆంధ్రప్రదేశ్ విభజనగురించి ప్రధాని భయపడడం లేదు. అన్నాంను 7 ముక్కలు చేసిన ఆమె ఆంధ్రప్రదేశ్‌ను రెండుగా విభజించలేదా. ఆమె భయపడుతున్నదల్లా కొత్త శక్తులు ఉద్భవించాయని వాటివల్ల ఏమవుతుందోనని. ఆంధ్రప్రదేశ్‌లో సోషలిస్టు శక్తులు, సమతా సమాజ స్థాపన శక్తులు ప్రస్తుత వ్యవస్థను జీర్ణించలేవు. ఈ శక్తులలో శ్రీమతి గాంధి గట్టి పోరాటం జరిపి అణచివేయడానికి ప్రయత్నిస్తుంది. ఇంకా ఎక్కువ సి.ఆర్.పి., సైనికదళాలు వచ్చినా రావచ్చు. కనుక దీర్ఘ పోరాటానికి సమైక్యమై సిద్ధం కండి" అని ఫెర్నాండెజ్ హెచ్చరించారు.

పార్లమెంటులో ఏదో పరిష్కారం కుదురుతుందని ఆశ పెట్టుకోవద్దన్నారు. సమస్యలు పిదుల్లో తేలిన తర్వాతే పార్లమెంటు ఆమోద ముద్ర వేస్తుందన్నారు.

ఆంధ్రలో ప్రభుత్వం ఏర్పాటు: ఐక్య కార్యాచరణ సమితికి ఒంగోలు ఉపాధ్యాయుల సభ విజ్ఞప్తి

ఒంగోలు, ఫిబ్రవరి 22 : పార్టీ ప్రమేయం లేకుండా రాష్ట్ర విభజన కోరుతున్న శాసన సభ్యులందరి సహకారంతో, రాజ్యాంగ ప్రతిష్టంభన సృష్టించటానికై ప్రత్యేక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఆంధ్ర ఉపాధ్యాయుల కార్యాచరణ సమితి ఒంగోలులో యీ నెల 20 వ జరిపిన సంయుక్త సమావేశంలో ప్రత్యేక కాంధ్ర పాధన సంయుక్త కార్యాచరణ సమితికి విజ్ఞప్తి చేశారు.

సమావంలోని బంధిన వర్గాలు బంజరు భూములను ఆక్రమించుకొని, వారికిఆంధ్ర రాష్ట్రంసిద్ధించాక ఆ భూములకు పట్టాలు యివ్వాలని కూడా యీ సమావేశం ఒకతీర్మానంలో కోరింది.

ఉపాధ్యాయుల సంయుక్త సమావేశానికి శ్రీ సి. సీతారామరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో శ్రీయుతులు సింగరాజు రామకృష్ణయ్య (ఎం. ఎల్. సి) ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, మార్పు బాలకృష్ణమ్మ ఫెడరేషన్ అధ్యక్షులు, ఎం. గిరిధరరావు (ఎం. ఎల్. సి) ఎం. జె. మాణిక్యరావు (అనంత కళాశాల అధ్యాపకుల సంఘంప్రధాన కార్యదర్శి) ఎం. ఆదినారాయణ(ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు) సి. హెచ్. వెంకటేశ్వర్లు, వి. ప్రభాకరరావు (ఆంధ్ర ఉపాధ్యాయుల కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు) ప్రభృతులు హాజరైనారు.

స్థానిక కార్యాచరణ సమితి పహాయంతో ఆయా ప్రాంతాలలోని ఉపాధ్యాయుల అత్యవసర సరుకులైన కిరసనాయిలు ఎరువులు వంటి పదార్థాలను సహేతుకమైన ధరలకు విక్రయించేటట్లు చూడాలని కూడా యీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

సమ్మె చేస్తున్న ఉద్యోగులకై లక్ష రూపాయలు విరాళాలు వసూలు చేసి వారికి వంచి పెట్టిన ఆముదాలవలస సమితి అధ్యక్షుని ఆదర్శాన్ని సమితుల అధ్యక్షులు పరిషత్ అధ్యక్షులు అనుసరించాలని కూడా యీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

శ్రీ సి. కోటేశ్వరశర్మ సమావేశ కార్యదర్శిగా జిల్లా ఉపాధ్యాయుల కార్యాచరణసమితి ఏర్పాటైంది.

ఫిబ్రవరి 25న సామూహిక నిరాహారదీక్ష జరపాలని, వూరేగింపు బహిరంగ సభ జరపాలని కూడా నిర్ణయించారు.

ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సమ్మె

విజయవాడ, ఫిబ్రవరి 22 : కళాశాలలు అధికారికంగా మూతపడినప్పటికి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన లక్ష్యంతో ప్రభుత్వ వైద్య కళాశాలలు, గుంటూరులోని మహిళా కళాశాల అనంతపురంలోని ప్రభుత్వ కళాశాల, మరికొన్ని ప్రభుత్వ కళాశాలల సిబ్బంది నిరవధిక సమ్మె సాగిస్తున్నారనీ, ఇప్పటివరకు మూయబడి త్వరలో తెరువనున్న ప్రభుత్వకళాశాలలోని అధ్యాపక సిబ్బంది గూడా కళాశాలను తెరిచిన మరుసటిరోజునుండి సమ్మె చేయాలని ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం నిర్ణయించినట్లు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వరసింహారావు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు.

అయితే తరగతులకు హాజరుకావాలని విద్యార్థులు నిర్ణయించుకున్న వెంటనే అధ్యాపకులు గూడా హాజరు కాగలరని ఈ సంఘంపాలీ ఇస్తున్నది.

విద్యా సంవత్సరాన్ని రక్షించటానికై విశ్వవిద్యాలయానికి, ప్రభుత్వానికి తగు ప్రతిపాదనలు పంపటానికి విజయవాడవంటివోట అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్త సమావేశం జరుపాలని గూడా ఈ సంఘం భావిస్తున్నది.

—:o:—

ముదినేపల్లిలో సమైక్యవాదుల దాడి

ఆంధ్రఐక్య విద్యార్థి సంఘ నిరసన

గుడివాడ, ఫిబ్రవరి 22 : కృష్ణా జిల్లా "ఆంధ్ర ఐక్యవిద్యార్థి" సంఘం ఈ క్రింది ప్రకటన చేసింది:—

"19వ తేది ఆంధ్ర బంద్ సందర్భంగా ముదినేపల్లిలో ప్రత్యేకవాదులపై ముఖ్యంగా విద్యార్థులపై వాటుగా సమైక్యవాదులు అని చెప్పబడే భూస్వాములు దాడి జరపడాన్ని మేము తీవ్రంగా నిరసిస్తున్నాము. అమాయకప్రజలను ఎన్నికల్లో డబ్బులిచ్చి కొన్నట్లుగా ఈ ప్రజాఉద్యమములో కొనలేరు. సమైక్యవాదుల అసత్య ప్రచారాలను, కుట్రలను కుతంత్రాలను తీవ్రంగా ప్రతిఘటించి ప్రత్యేక రాష్ట్రం కోసం తీవ్రంగా కృషి చేయవలసిందిగా హరిజన, గిరిజన, తదితర వెనుకబడిన వర్గాలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

విమానం కూల్చివేత

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 22 : ఇజ్రేల్ ఆక్రమణలో వున్న సినాయ్ ఎడారిపై ఇజ్రేలీ విమానాలు ఒక లిబియా బోయింగ్ విమానాన్ని కూల్చి వేయగా 70 మంది చనిపోయ్యారని 13 మంది ప్రాణాలతో బయట పడ్డారనీ ఇజ్రేలీ సైనిక ప్రతినిధి ప్రకటించారు.

గుంటూరు జిల్లా కాకాని బ్రిగేడ్

గుంటూరు, ఫిబ్రవరి 22 : గుంటూరు జిల్లా కాకాని బ్రిగేడ్ కార్యాలయాన్ని పాంబళిపేట మూడుపలైనవద్ద రాజీనామా చేసిన మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గొలను కొండలరావు ప్రారంభించారు. సభకు శ్రీ మాదాల నాగయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా కాకాని బ్రిగేడ్ అధ్యక్షులు శ్రీ వి. రాధాకృష్ణకుమార్ స్వాగతం పలికారు.

ఉపాధ్యక్షురాలు శ్రీమతి గద్దె కృష్ణకుమారి కాకాని జ్యోతిని వెలిగించారు.

శ్రీ తనక్కాయల అంకమ్మ జెండా ప్రతిష్ఠావన గావించారు.

శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి, గణపా రామస్వామి వి. ఎల్. కుసుందరరావు, వి. విజయకుమారి, మైనేల్‌రాజు, ప్రభృతులు ప్రసంగించారు. గుంటూరు ఒంగోలు జిల్లాల అర్గనైజరు శ్రీ కె. కిశోర్‌వందనసమర్పణచేశారు

శ్రీ వి. రాధాకృష్ణకుమార్ అధ్యక్షుడు, శ్రీమతి జి. కృష్ణకుమారి ఉపాధ్యక్షురాలు శ్రీ ఆర్. అంకినీడు కార్యదర్శి శ్రీ మద్దిసుబ్బారావు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలుంది. (స్వ.వి.)

గ్రామాలలో వైద్య విద్యార్థుల ప్రచారం

ఒంగోలు, ఫిబ్రవరి 22: ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకాలోని 100 గ్రామాలలో గత 25 రోజులుగా వైద్య విద్యార్థి సంఘం వారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని గురించి, సమ్మెల నిరాకరణ గురించి ప్రచారం చేశారని వైద్య విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణారావు కోశాధికారి ఎ. వి. ఎన్. జె. ఆర్. మోహనరావులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

చండ్రపాడు గ్రామములోబహిరంగసభజరిగింది.

మద్దిరాలపాడులో జరిగిన బహిరంగ సభలో డాక్టర్ బి. వి. ఎల్. వారాయణ, శ్రీ రాజగోపాలరెడ్డి ఎం. ఎల్. ఎ., శ్రీ వల్లూరి రామచంద్రరావులు ప్రసంగించారు.

ఆంధ్రోద్యమానికి సక్రమ రూపరేఖలు: శ్రీ ఐ. బి. పి విజ్ఞప్తి

తిరుపతి, ఫిబ్రవరి 22 : ఆంధ్ర ఉద్యమానికి సక్రమమైన పథకాన్ని, రూపు రేఖలను రూపొందించిసాధ్యమైనంత త్వరలోలక్ష్యాన్ని సాధించి ఉద్యమం ముగిసేటట్లు చూడాలని ఆంధ్రోద్యమ నాయకులకు రాష్ట్ర ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణరావు మొన్నరాత్రి యిచ్చట జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఉద్యమంలోని రాజకీయ నాయకులు అసంగతమైన, అప్రస్తుతమైన ప్రకటనలు చేస్తున్నట్లు కూడా ఆయన విమర్శించారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సిద్ధించే వరకు సమ్మె కొనసాగించాలని కూడా ఎన్. జి. వో. లకు ఆయన విజ్ఞప్తి చేశారు. సమ్మె కాలానికి జీతం మాత్రమే గాక బోనస్ కూడా లభించగలదని శ్రీ రావు పేర్కొన్నారు.

సమ్మెలో పాల్గొనని ఎన్. జి. వో. లకు కనీసం అయిదు సంవత్సరాలపాటు అయినా ప్రమోషన్‌లు లభించబోవని కూడా ఆయన స్పష్టం చేశారు.

ఎన్. జి. వో. సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణ ఉద్రేకభరితమైన కంఠస్వరంతో ప్రసంగిస్తూ గౌరవ ప్రదమైన మార్గంలోనే ప్రత్యేక రాష్ట్రం రాక తప్పదని అన్నారు.

ఆర్థిక ఋణ సంస్థల నుండి ఎన్. జి. వో. లకు ఋణాలకై ప్రయత్నాలు జరుగుతున్నాయని జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ శేషాచలం ప్రకటించారు. స్వ. వి

విజయవాడ, పటమట మినహా

కృష్ణా జిల్లాలో సోషా సిలెండర్ల విడుదల

విజయవాడ, ఫిబ్రవరి 22 : విజయవాడ, పటమటలలో తప్ప జిల్లాలోని మిగిలిన ప్రాంతాలలో అధికారులు స్వాధీనం చేసుకున్న సోడా సిలెండర్‌లను తిరిగి యిచ్చి వేయాలని కృష్ణా జిల్లా కలెక్టరు నిన్న ఆదేశాలు జారీ చేశారు. యజమానుల వద్ద నుండి ఫిబ్రవరి 2వ కలెక్టరు ఆదేశాలపై అధికారులు ఆయా సిలెండర్‌లను స్వాధీనం చేసుకున్నారు.

సోడాలు అమ్ముకునే కార్మికులు చేసిన విజ్ఞప్తి ననుసరించి కలెక్టరు సిలెండర్‌ల విడుదలకు ఆదేశాలు యిచ్చారు.

మెటాసిస్టాక్స్

నిజమైన సిస్టమిక్ కీటక సంహారిణి

ఈ క్రింది పీడపురుగులను గొప్పగా నాశనం చేస్తుంది.



పారాన్ని పీల్చే ఇతర పురుగులు

మెటాసిస్టాక్స్ ఎక్కువ కాలం నిలువయుండి బాగా పనిచేస్తుంది. అందువే వందను కోయడానికి 2 వారములు ముందు మాత్రమే చల్లాలి. ప్రతి పీపాలో వుండే కరపత్రాన్ని చదివి అట్లే వాడండి.

మెటాసిస్టాక్స్ పారాన్ని పీల్చే అన్ని పీడపురుగులను నివారిస్తుంది.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

4/562 (760)



ఆధునికమైన పుష్టినిచ్చే ఆహారపదార్థమైన పానీయం!

వీవా పుష్టిని యిస్తుంది. వీవా చాలా రుచికరమైనది. త్వరగా కరుగుతుంది. అధిక శక్తిని యిస్తుంది. పెద్దలకు నచ్చుతుంది వీవా. పిల్లలకు ఎంతో యిష్టం వీవా.

ఎందువలనంటే వీవాలో శుద్ధమైన క్రీమ్‌గల పాలే కాకుండా యింకా ఎన్నో ఉన్నాయి. వీవాలో ఉన్న ప్రోటీనులు మీకు శక్తిని యిస్తాయి. వీవాలోని కార్బోహైడ్రేట్లు మీకు రోజంతా పని చెయ్యటానికి కావలసిన స్ఫూర్తిని యిస్

గంటల పంచాంగం

శ్రీ వికారి నం. మాఘ బహుళ షష్ఠి 1973 ఫిబ్రవరి 23 శుక్రవారం బహుళ షష్ఠి సా. 5-02, స్వాతి ప. 10-36, వర్జ్యం సా. 4-50 ల 6-37 కు. 1973 ఫిబ్రవరి 24 శనివారం బహుళ సప్తమి సా. 7-23, విశాఖ ప. 1-19, వర్జ్యం సా. 5-49 ల 7-37 కు.

శిఖామణి శంభుప్రసాద్
సంపాదకుడు
(1988—1972)

ఆంధ్రపత్రిక

[illegible]

శ్రీ వికారి నం. మాఘ బహుళ షష్ఠి
శుక్రవారం

రైల్వే బడ్జెట్

బాంకుల జాతీయం, గరీబీహటావో, బంగ్లాదేష్ విముక్తివంటి 'అద్భుత'లతో ప్రజలలో అత్యధిక సంఖ్యాకులని ఉత్సాహపరుస్తూ వచ్చిన మన పాలక వర్గాలు కొంతకాలంగా రాజకీయ వాతావరణంలో కొత్తదనాన్ని అంత లేలికగా ప్రవేశపెట్టలేక పోతున్నా రనిపిస్తుంది. ఇటీవలే కోకింగ్‌కి వాడని బొగ్గులని తయారుచేసే సంస్థలని జాతీయం చేసినప్పుడు దానిని జనం అంతగా పట్టించుకున్నట్లు తోచదు. ప్రస్తుతం భారతదేశం ప్రజలని విన్నే సమస్యలు పీడిస్తున్నాయి. ఆహారధాన్యాల పరిస్థితి అంత బాగాలేదు. ఆంధ్ర ప్రజలు కొన్ని చోటులగా చెప్పలేనంత తీవ్రమయిన సంక్షోభానికి గురి అవుతున్నారు. ఒరిస్సా, పశ్చిమ బెంగాలులలో ఆవేశాలు చెలరేగుతున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ధరలు అదుపులో ఉండటం లేదు.

ఇటువంటి పరిస్థితులలో రైల్వే బడ్జెట్ పెద్ద సంచలనం ఏమీ కలిగించ లేకపోయింది. ఇది చాలా సంసారపక్షమయినదని ఇంచుమించు అందరూ అనుకుంటున్నారు. కొన్ని తరగతుల టిక్కెట్టు ఛార్జీలు కొంత పెరిగాయి. బాంగ్లాదేష్ కాందీశీకులకోసం విధించిన సుంకాలు పోయి ఛార్జీల పెరుగుదలలు వచ్చినట్టు ఊహించవచ్చు. ఈ పెంచిన పులవలన సుమారు సవ్వా కోటి రూపాయలు ఆదాయం అధికం కావచ్చును.

రైల్వేవారు డీజిల్ ఇంజను వాడకాన్ని పెంచుతారట. ఈ మూడు సవ్వలయి కొంతకాలం తరవాత ఎలాగ ఉంటుందో వివరికి సరిగ్గా తెలియదు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరగటం వలన విందరో డీసెల్ జెనరేటరులు వాడితే డీసెల్ కొరత చిక్కువ కావచ్చు.

కొంతకాలంగా రైలుపట్టాలమీద గూడ్స్ రవాణా పెరగవలసినట్లుగా పెరగటం లేదు. చవకగా ఉన్నప్పటికీ సౌకర్యం తక్కువ అని విందరో లారీలనే వాడుతున్నారు. గూడ్సురవాణా ఆదాయం ద్వారానే రైల్వేలకి లాభం రావచ్చు నంటారు; ప్రస్తుతం పాసెంజరుల సంఖ్య బాగా పెరుగుతున్నదిట. దాని వలన లాభాలు అంతగా రాకపోవచ్చు. మొత్తంమీద రైల్వే బడ్జెట్ విధంగా చర్చనీయంగా లేదన్నా అతిశయోక్తి కాబోదు.

హర్యానా ఉపాధ్యాయులు

పోయినవారంనాడు 50,000 మంది హర్యానా ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులు ప్రధానమంత్రి నివాసం వద్దకి ఊరేగింపుగా వెళ్ళి తమపట్ల ముఖ్యమంత్రి ప్రదర్శిస్తున్న 'అవమానకరమయిన' ధోరణిని ఖండించే 'మెమొరాండమ్'ని సమర్పించుకున్నారుట. హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ ఈ సమస్య విషయమయి వంతం పట్టటంచేత తమకి శాసన సభ్యులు, యితర మంత్రులు వీవిధమయిన సహాయమూ చెయ్యలేకుండా వున్నారని వారు అన్నారుట. 1968 ఆగస్టు నెలలో హర్యానా ఉపాధ్యాయులని విందరినో తమ ఇళ్లకి 20 కి లో మీటరుల దూరంలో వుండే పాఠశాలలకి బదిలీ చేశారుట. ఇది తమకి చాలా యిబ్బందిగా ఉంటున్నదని హర్యానా టీచరులు చెప్పుకున్నారు. అంతేకాక, తమకి కరువు భత్యం మిగితా ప్రభుత్వఉద్యోగులతోసమానంగా యిస్తానని వారు కోరారు. ఢిల్లీలో టీచరులకి ఇచ్చే వేతనాలు తమకి కావాలని అన్నారు. ఫిబ్రవరి 14 నాడు హర్యానా ఉపాధ్యాయసంఘం అధ్యక్షుడు రెండు నెలలుగా జరుగుతున్న ఆందోళనకి సానుభూతిగా తాము చేస్తున్న ఉపవాసాన్ని కేంద్రమంత్రి శ్రీ నూరుల్ హసన్ హామీమీద ఆపారుట. ఇంతదాకా శ్రీ హసన్ హామీ పలితం ఏమీ లేదని ఉపాధ్యాయులు అంటున్నారు. దీనంతటికీ తోడు పోలీసులు తమని తరచు కొడుతున్నారని ఉపాధ్యాయులు ఆరోపించారు. ఫిబ్రవరి 15 న తేదీ తన అధ్యక్షుడు శ్రీ సోహన్‌లాల్‌ని అరెస్టుకూడా చేశారుట. ఆంధ్ర, తెలంగాణా, ఒరిస్సా, పశ్చిమ బెంగాలులలో వీర్యడిన కల్లోల పరిస్థితులతో బాటు ఇప్పుడు హర్యానాలోని ఆందోళన కూడా బయటపడుతున్నది. కేంద్ర నాయకత్వం వీటన్నిటికీ కారణాలు వీమిటో చిత్తశుద్ధితో పరిశీలించి ప్రజాస్వామ్య పద్ధతులద్వారా పరిష్కరించటానికి ప్రయత్నించటం మంచిది. ఏ ఆందోళన వచ్చినా దుష్టశక్తులని సృష్టించి తప్పించుకొనే చూడటం మంచిదికాదు.

ఎంత కాలం ఈ పైశాచికత్వం?

రాజకీయంగా, సంఘటిత పరంగా, సమస్యల పరిష్కారం ఆలస్యం అయితే ఆంధ్రరాష్ట్రమే విభజన కావడమే (రేలుస్కరమని నాలుగు సంవత్సరాలనుండి విభజనకోసం తీవ్రతరంగా ప్రజలు, ఆ తరువాత ఆంధ్ర ప్రజలు, యిప్పుడు రెండు వైపులవారు పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగించడం యావద్భారత దేశ ప్రజలకు విదితమే. పలుకుల పైశాచికత్వం వైఖరి వల్ల ఉద్యమం దారుణ పరిస్థితులకు దారి తీసింది. స్థానిక ప్రజానాయకులంతా పార్లమెంట్‌లో వెళ్ళి మంత్రులకు మొర పెట్టుకోవడంతో ప్రజల కోర్కెలను తీర్చుటకై ఆ మంత్రులే ఉద్యమ సారథ్యం వహించడం పార్టీ దాయకం.

"రాష్ట్ర మంత్రుల విస్తరణ"

ఒకప్రక్క విజ్ఞత, రాజనీతిజ్ఞతకల వారు ప్రజలకోర్కెలను మన్నించి పదవీ త్యాగం చేసి ఉద్యమం కొనసాగిస్తూ ఉంటే— రెండవ ప్రక్క రాష్ట్రమంత్రుల విస్తరణ చేయడం కడు శోచనీయం. ఇందిరమ్మ అమజ్ఞ లేనిదే ఏమీ చెయ్యని రాజకీయ పరిజ్ఞానలోపంవల్ల తప్పుచేశాడే అని అనుకుందాం! మరి, ఆటు ప్రజల పరిస్థితి ఛిన్నత్వంగా ఉంటే స్వార్థపరులైన మంత్రి పదవులు చేపట్టిన వారిమాట ఏమిటి? పదవీత్యాగం చేసి ప్రజలకోర్కెలకై నిండిన వారికన్నా వీరు ఎంత గొప్పవారు? ఎంతటి రాజకీయ వేత్తలు?

మరో నాయకులు "పదవులకు రాజీనామాయివ్వడం ఒక త్యాగంకాదని, తక్షిప్త పరిస్థితుల్లో పదవిని నిర్వహించడమే గొప్ప త్యాగమని వరికి తేట తేట సారకాయలు వరికి, స్వార్థాన్ని ప్రకటించుకొన్నారు.

'ఆంధ్ర రత్న'

తమ బాధలను వివరింప వచ్చిన ప్రజలను ఒకపెద్దమనిషి పి.ఆర్.పి. తో కాల్పులు చేయడానికి అవకాశం యిచ్చి ఎంతోమంది ప్రాణాలను బలిగొన్న ఆపెద్దమనిషి రక్షకభటుల సహాయంతో హాయిగా రాజధాని చేరుకొనగానే, ఆ పెద్దమనిషికి ఒక బిరుదును యిచ్చారు. చాలాపెద్ద పొరపాటు చేశారు. ఆ ధైర్య సాహసవంతునికి 'భారత రత్న' బిరుదు నివ్వవలసినది కదూ!

తమ స్వార్థపూరితమైన భావాలతో నాయకులంతా పార్టీవిధానాలు, విభజనను కోరవని, మేమే అసలైన నాయకులమని 'అమ్మ' దర్శనంకోసం, 'అమ్మనాటు' కోసం పడిగాపులుపడి సమైక్యవాదులమని పాటలుపాడి ప్రజల కోర్కెలను నమూనాది చేస్తున్న ఈ పార్టీ ఎక్కడిది? పార్టీ ప్రజలది కాదా? ప్రజలే పార్టీకాదా? ప్రజలకోసం వినియోగపడని ఆ పార్టీ విధానాలెందుకు? పరే! పార్టీ విధానం ప్రకారమే అయితే దేశం మొత్తంలో తమంత తాముగానే పార్టీని రెండుగా చీల్చగా లేనిది ప్రజల కోర్కెలపై ఆ పార్టీ విధానంతో రాష్ట్ర విభజనకు ఎందుకు సమ్మతించరు?

ప్రజలకు సహాయం చేయకపోగా సహాయం చేస్తున్నామని నటించి, పని చేస్తున్న వారికి తగిన శాస్తి జరిగి తీరుతుంది. మన నాయకుడు శ్రీ అన్నదానే మాట అన్నారు. ఆ స్వార్థపరులను నామరూపాలు లేకుండా చేసి తీరుతామని హెచ్చరిస్తున్నాము కూడాను.

యికపోతే యింత భారతం జరుగుతున్నా అక్కడ ప్రధానమంత్రి కేంద్ర మంత్రుల విస్తరణ చేశారు. ఎందుకనో? రాష్ట్ర విభజన జరిగితే యికతన ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రాదని, ఆ పెద్దమనిషి గడు. దేశ స్థాయిలో తన కున్న బలం తగ్గిపోతుందని, వారి గోడు. వాళ్ళ స్వార్థంతో సామాన్య ప్రజలు నమిసి పోవడం—యిదంతా ఏమిటి?

'సాలుక చివరి మాటలు'

"ఆంధ్రప్రదేశ్ విభజన వల్ల మన వ్యక్తులు తీరులాయనుకొంటే మేము నా పదవికి రాజీనామా యిస్తానని" యిందిరమ్మ గారు నాలుక చివరి మాటలు పలికారు. ఎంతైనా అది దానివని అని ఆమెగారి లపోకా కదూ!

ఏది ఏమైనా స్నేహపూర్వకంగా రెండు ప్రాంతాలవారు విడిపోదలచుకొన్నపుడు విభజన చేయడం చాలా ఉత్తమం. అక్షర క్రమంలో ఆంధ్రప్రదేశ్ మొదటది. భాషా ప్రాతిపదికన వీరుడిన తెలంగాణ ఆంధ్రరాష్ట్రం. పంచాయితీ రాజ వ్యవస్థకు రూపు రేఖలు దిద్దుకొన్న మొదటి రాష్ట్రం ఆంధ్రరాష్ట్రమే. మరియొక రాజకీయ కిష్ట పరిస్థితుల పరిష్కారంతో విభజన కోరడంలో కూడా మొదటి రాష్ట్రమే అవుతుంది. అలా అయి తీరాలి.

చివరిగా ఈ హింసాకాండను దారుణ మారుణ సంఘటనలను రూపు మాపి, ప్రజలకోర్కెలను మన్నించి, రాష్ట్ర విభజన జరిపించడం త్వరలో కావాలని, అలా జరిగి తీరాలని కోరుతూ ఉన్నాము.

జై ఆంధ్రా!
జై తెలంగాణా

వార్తలు

అటు అ(వ)కాశ వాణిలోను, పత్రికల్లోనూ— ఎక్కడో పాకిస్తాన్‌లో ఘట్టో పరిపాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, యింకెక్కడో ఎవరి దేశమో నాశనమయి పోయిందని సంతోషంగా బజాలు ఎగరవేస్తూ, చంకల కొట్టుకుంటూ ఆ వార్తలు ముఖ్యమైనవిగా భావించి ప్రకటించడం, ప్రసారితంచేయడం ఎంతైనా గర్హనీయం. అది మన వాళ్ళకు మామూలే! మరి యింట్లో ఉన్న గొడవల సంగతి ఏం చేయదలిచారు?

తుపాకులతో పరిపాలన సాగిస్తే.... ఆ తుపాకులతోనే సమాధానం యివాల్సి వస్తుంది. అది ఆవేశంకాదు ఆవేదన. పాలకుల పైశాచికత్వంలో కొడుకులను పోగొట్టుకొన్న తల్లులు భర్తలను పోగొట్టుకొన్న స్త్రీలు తమ వారిని పోగొట్టుకొన్న సోదర సోదరీమణుల హృదయాల పాంగి ఆవేదనను చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం: ప్రభుత్వ ధోరణి

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వం రాజీనామా ఇచ్చి రాష్ట్రపతి పరిపాలన వచ్చి దాదాపు నెలరోజులు అవుతోంది. ముల్కీనిబంధనల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ప్రకటించాక మూడున్నర మాసాలు రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన వైఖరి మాజీ ముఖ్యమంత్రి నడిచిన తీరూ—యావత్తూ కేంద్ర ప్రభుత్వ చెప్పుచేతల్లోనే జరిగినవి. గోళ్లతో తీసివేసేదాన్ని గొడ్డళ్లతో తీసి వేసే పరిస్థితి కల్పించారు. పరిస్థితి సమయంలో సరియైన నిర్ణయంతీసుకోక కాలహరణం చెయ్యడం రాజధానిలో ఆంధ్రుల హక్కుల రక్షణ పేరిట రాష్ట్రంలో బయలుదేరిన ఉద్యమం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా పరిణమించినది. ఉభయ ప్రాంతాలలోను ప్రత్యేక రాష్ట్ర వాంఛ ప్రకటితమవుతోంది.

రాష్ట్రపతి పరిపాలన వచ్చాక ప్రశాంత పరిస్థితులు రాగలవనుకున్న ప్రభుత్వానికి మొదట జరిగిన దవుర్జన్య చర్యలు, కాల్పులు మనఃక్లేశాన్ని కలిగించాయి. రాష్ట్రపతి పరిపాలన వస్తే అంతా మరుమల్లు అవుతుందని కేంద్రానికి హితోక్తులు ఇచ్చిన వారు ప్రకటిస్తున్నారు. ఎవరెన్ని అయినదు మంది శాసన సభలోని ప్రజాప్రతినిధులు, పదవీరాయుమంది పార్లమెంటు సభ్యులు కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాలనిమా పిలవరి అయిదొతేదీలోపల రాష్ట్ర ప్రకటన జరుపకపోతే అవి అమలులోకి వస్తాయని లేఖలు పంపించారు.

దానిపై కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర్ దయాల్ శర్మ ప్రేరణపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ మాజీమంత్రి శ్రీ పి. జనా రెడ్డిని, అధ్యక్షులతో సహా మిగతా మాజీ మంత్రులను రాజీనామాలగూర్చి మాట్లాడ రమ్మనమన్నారు. అధ్యక్షులైన శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పిలుస్తామంటూ పిలవకుండా జేదోపాయంచేత ఉద్యమాన్ని అణచివేయాలనుకున్నారు. కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చామనివారు పిలిసే పెద్దవలసిన అవసరం ఏమున్నదని అడిగిన ఉన్నతాధికారసంఘ సభ్యులు ఉన్నారు. కాంగ్రెసు పక్షాన ఎన్నికైనవారి అపార్టీకి రాజీనామా ఇవ్వదల చినప్పుడు ఎవరిద్వారా అయితే ప్రజాప్రతినిధ్యం వచ్చినదో ఆ స్థానానికిగూడా రాజీనామా ఇవ్వడం సామాన్య నీతి ధర్మంగాదా అని అడిగినవారూ ఉన్నారు. ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సమితి అధ్యక్షులు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కొనసాగుతూ ఉన్నదని ఆ పార్టీ ఎన్నికలకు ఆ పార్టీ ఎన్నికలకు ఆ పార్టీ ఎన్నికలకు

విరాళాల వివరాలను 25 లోగా ప్రకటించాలి

నాయకులకు; సంస్థలకు ఆంధ్ర ప్రాంత ఐక్య కార్యాచరణ సమితి హెచ్చరిక

విశాఖపట్టణం, ఫిబ్రవరి 22: ఆంధ్ర జిల్లాల కార్మిక సంఘాలు, ఎన్. జి. ఓ. ల, విద్యార్థులు, ఇతరుల ఐక్య సంఘాలు నిన్న ఇక్కడ సమావేశమై ఆంధ్ర ఉద్యోగుల, కార్మికులు, విద్యార్థుల ఐక్య కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేసి, దీనికి కన్వీనర్‌గా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిబ్బందినంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. గోపాలరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రత్యేక రాష్ట్ర నిర్మాణాన్ని అంగీకరిస్తూ ప్రధాని ప్రకటిస్తే తప్ప, ఆంధ్ర సమస్యకై కేంద్రంతో ప్రజాప్రతినిధులు మాట్లాడరాదనీ, ఇందుకు విరుద్ధంగా వ్యవహరించే వారికి ఉత్తరోత్తరా ఆంధ్రులు గుణపాఠం చెప్పగలరనీ హెచ్చరిస్తూ, ఈ ఐక్య కార్యాచరణ సమితి తీర్మానించింది.

ఎన్. జి. ఓ. లకు, కార్మికులకు సహాయం చేయడానికి గాను పలు సంఘాలు, రాజకీయ నాయకులు, ముఖ్యులు వ్యక్తులు విరాళాలు వసూలు చేసి ఆ మొత్తాలను సమ్మెదారులకు ఇవ్వకుండాను, జమాఖర్చులు చెప్పకుండాను ఉన్నారనీ, వసూలు చేసిన విరాళాలకు ఈ నెల 25 వ తేదీలోగా వివరాలు ప్రకటించనీ, లేని పక్షంలో వివరాలను ఇచ్చిన దాతలు తాము ఇచ్చిన మొత్తాలను ఉత్తరాల ద్వారా తెలియజేయవలసిందనీ సమితి కోరింది.

o——o:o——o

గ్రామీణ విప్లవంద్వారా ప్రత్యేక రాష్ట్రసాధన

ప్రకాశంజిల్లా వైద్యవిద్యార్థి సంఘ తీర్మానం

ఒంగోలు, ఫిబ్రవరి 22: మొన్న ఇర్పుల జరిగిన ప్రకాశం జిల్లా వైద్య విద్యార్థుల సమావేశంలో ప్రత్యేక రాష్ట్రసాధనకై తీసుకొన్న వలసిన చర్యలను గూర్చి చర్చించి గ్రామీణ ప్రజాపక్షి వంద్వారానే ఉద్యమసాధనకు పాటు బడాలని తీర్మానించారు. ఆంధ్రరాష్ట్రాన్ని గురించి జరిగేచర్చలలో ఉద్యమప్రాణంకల రైతు విద్యార్థి నాయకులను తప్పక అప్పనించాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సమావేశంలో గుంటూరు ప్రముఖ వైద్యనిపుణులు డా. కె. ఆర్. ఆర్. మోహనరావు, డా. జి. ఎతిరాజులు గారలు పాల్గొన్నారు. పట్టణములలోనే కాక గ్రామములలో ఉచిత వైద్యశిబిరములను నిర్వహించవలసిన దని వైద్య విద్యార్థులకు సలహా ఇచ్చారు.

ఆవాంఛనీయ శక్తులు కొన్ని ఉద్యమంలో ప్రవేశించిన దృష్ట్యా జాగరూకతతో వ్యవహరించవలసిఫదని అధ్యక్షోపన్యాసంలో డా. బి. వి. యల్. నారాయణ పేర్కొన్నారు. ఆంధ్ర వైద్య విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ లెవర్డీ ప్రసంగించారు. డా. పి. లిల్లిసుందరం గారు మహిళా విద్యార్థుల కర్తవ్యాన్ని ఉద్బోధించారు. సమావేశంలో ఉపన్యసించినవారిలో శ్రీ వాగినేని వెంకయ్యగారు, శ్రీ వెన్నంపాటి వెంకటేశ్వర్లుగారు మొదలగువారు వున్నారు.

ఈ క్రింది సభ్యులతో జిల్లా కార్యవర్గం ఏర్పడినది:

అధ్యక్షులు నల్లూరి రామచారావు, ఉపాధ్యక్షులు కందుల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నల్లూరి కృష్ణారావు, సంయుక్త కార్యదర్శి ఎం. వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎ.వి.యస్.జి. ఆర్. మోహనరావు, పి.పి.కె. వెంకటేశ్వర్లు, కన్వీనర్ ఎ. భాస్కరరావు, లేడీ రిప్రజంటేటివ్ కె. లక్ష్మీరాజ్యం.

జిల్లా వివిధ ప్రాంతాలనుండి ఈ ప్రతినిధులను ఎన్నుకొన్నారు: జి. ఆనందరావు (చీరాల), జి. వి. సుబ్బారావు (పామర్రు), పి. మోహనరావు (అద్దంకి), ఇ. కృష్ణమూర్తి (అమ్మనబ్రోలు), టి. పి. సుబ్బారావు (కందుకూరు). (స్వ.వి)

విన్.జి.ఒ లకు మద్దతుగా

రాష్ట్ర హైకోర్టు సిబ్బంది సమ్మె

హైదరాబాదు, ఫిబ్రవరి 22: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పనిచేస్తున్న ఆంధ్ర, తెలంగాణా ఎన్.జి.ఒ.లు, టైపిస్టులు, స్టెనోగ్రాఫర్లు నిన్నటి నుంచి 8 రోజుల సమ్మెను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ విభజనను కోరుతూ ప్రభుత్వ ఎన్.జి.ఒ.లు చేస్తున్న సమ్మెకు సానుభూతిగాను, మద్దతుగాను హైకోర్టు సిబ్బంది ఈ సమ్మె తలపెట్టింది.

ఇదే సమస్యపై హైకోర్టు న్యాయవాదులు ఈ నెల 19 నుంచి 23 వరకు కోర్టును బహిష్కరిస్తున్నారు.

వివాహం

హైదరాబాదు, ఫిబ్రవరి 22: శివస్.కె. అగర్వాల్ కుమార్తె చి.సౌ. శోభకు కేదార్‌నాథ్ అగర్వాల్ (లేట్ పన్నాలాల్ కంపెనీ) కుమారుడు చి. హరిరాంకు 17వ తేదీ రాత్రి ఇక్కడి బేగం బజార్ ఫీల్‌ఖానాలోని కన్యాదాత గృహమందు వైభవంగా వివాహం జరిగింది.

0 0 0

నందిగామ తాలూకా మోగులూరు గ్రామ ప్రముఖులు శ్రీ మోగులూరి పేరయ్య దత్త కుమారుడు చి. శ్రీరామమూర్తికి, వర్ధరావుపేటకు చెందిన శ్రీ కేసానిపల్లి కృష్ణయ్య కుమార్తె చి. సౌ. సుబ్బలక్ష్మికి 14వ తేదీన మోగులూరులో వైభవంగా వివాహం జరిగింది.

విజయవాడ నుంచి రైళ్లు, బస్సులు కదలిక

(1 వ పేజీ తరువాయి)

గంలో పేచి చూడాలన్న మితవాదం కొంతమంది చేస్తున్నది.

రైల్వేల స్థితి

రైల్వే రన్నింగ్ స్టాఫ్ పూర్తిగాను, యితర కార్యాలయాలలో 90 శాతందాకాను నేడు సిబ్బంది తమ తమ విధులకు హాజరైనారని వి. డి. యస్. శ్రీ బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

క్రమేణ ప్రాంతీయ సైన్యంనుంచి గూడ్సు రైళ్లనడకను తీసుకోడం జరుగుతుంది. సికింద్రాబాద్‌కు మద్రాసునేపునుంచి నిన్న మూడు పెట్రోలియం డీజిల్ ఆయిల్ రైళ్లు చేరుకున్నాయి. వాల్తేరునుంచికూడా ఒక పెట్రోలియం రైలుబండి కదిలి అవకాశాలున్నాయి.

వాస్తవానికి విజయవాడ — వాల్తేరు సెక్షన్‌లో హవుకామెయిల్ మొదలగు ముఖ్య మైనరైళ్లకు, గూడ్సురైళ్ళను నడిపే అవకాశాలన్నీ తనకి కన్నుగ్గింగా జరుగుతున్నవి. డివిజనల్ సూపరింటెండెంట్ యితర ఉన్నతాధికారులు అదేపనిలో నిమగ్నులయి ఉన్నారు.

నిన్న 75 గూడ్సురైళ్లు యూ డివిజన్‌లో కదిలాయి. నేడు 80 నుంచి 90 దాకా దక్షిణాదికి నరకటానికు మోసుకుపోగల అవకాశాలున్నాయి.

ప్రయాణీకుల బళ్లు కదులాడటంతో పట్టణానైన ప్రయాణీకులు విజయవాడ బుకింగ్ ఆఫీసులవద్ద కానవస్తున్నారు.

కమ్మర్షియల్ బుకింగ్ కూడా ప్రస్తుతం పెండింగ్‌లో వున్నపాటిని పంపించి వేశాక అధ్యతన భావిలో తెరచే అవకాశాలున్నట్లు అసిస్టెంట్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ వెంకట్రావు పేర్కొన్నారు. అయితే 38 నెంబరు జనతా, మెయిలు నడిచే ధాకా ఆంధ్ర కోస్తాకు ప్రయాణం వుండబోదు.

17వ తేదీన ఆవరించబడిన విద్యుత్ కోర్మన్ శ్రీ శ్రీనివాసన్‌ను ఆందోళనకారులు నిన్న వదిలిపెట్టారు. ఆయన నిన్న 10.30 గంటల ప్రాంతంలో మంగళగిరి వద్ద వదిలివేయబడ్డారు.

రోడ్డు రవాణావారి బస్‌ల స్థితి

నందిగామ వరకు పోయి మార్గాన్ని తనిఖీ చేసివచ్చిన డివిజనల్ కంట్రోలర్ శ్రీ బి. కృష్ణయ్య చెప్పిన దానినిబట్టి మార్గం సుగమంగా వున్నది. రావులపాలెం, కాకినాడల దాకా కోస్తా ఆంధ్రను వెలరోజుల తరువాత ఆర్. టి. సి. బస్‌లు చూసి వస్తున్నాయి. హైదరాబాదుకు నిన్నటివలె నేడుకూడా బస్సులు పోకడ, రాకడ కూడా వున్నది. అంతే గాక రాత్రి సర్వీసులు కూడా నేడు ప్రారంభం కాగలవని ఆయన అన్నారు. నేడు 90 శాతం దాకా బస్ సర్వీసులు పునరుద్ధరింప బడ్డాయి. నేడు విజయవాడ—నందిగామల మధ్య కొన్ని టూరిస్టుబస్‌లు కూడా తిరుగుతున్నాయి.

ఒంగోలు, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణా డివిజన్‌లలోనుంచి నిన్న 252 బస్సులదాకా వచ్చాయి అని, 242 బస్‌లు తిరిగి వెళ్లాయి అని తెలిసింది. నిన్న విజయవాడ నుంచి 77 బస్‌లు వెళ్లాయి.

పోస్టు ఆఫీసుల స్థితి

పట్నంలో పోస్టు ఆఫీసులు డెలవరీ ఆఫీసులు మొత్తం 11 కాగా, 8 మామూలుగానే పనిచేస్తున్నట్లు, పటమట ప్రాంతంలోగల అరు, ఏడు, ఎనిమిది డెలివరీ జోన్‌ల కార్యాలయాలు ఆందోళనకారుల ఒత్తిడి మూలకంగా పనిచేయటంలేదని అధికారికంగా తెలిసింది 19 నుంచి మద్రాసువేపు, హైదరాబాద్‌వేపు రిజిస్టర్డ్ ఉత్తరాలు, మనియార్డరులు కూడా తీసుకుంటున్నారని హైదరాబాద్‌నుంచి రూరల్ ప్రాంతాల ఉత్తరాలను విమానాలపై పంపే ఏర్పాటు కూడా జరిగిందని తపాలాశాఖ ప్రధాన అధికారి శ్రీ పి. జి. సాదువల్‌పేర్కొన్నారు.

పికెటింగ్‌లు: అరెస్టులు

నేటి ఉదయం బస్‌స్టాండువద్ద శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య, శ్రీమతి రాజసీత వారికొందరు స్త్రీలు పికెటింగ్‌చేసి అరెస్టు అయినారు.

ఇది యిలా వుండగా, పట్టణంలో ఫిబ్రవరి రెండవవారంలో సంభవించిన ప్రేలుళ్లకు సంబంధించి యింతవరకు 14వ తేదీ జరిగిన శ్రీ కె. హర్షవర్ధన్ అరెస్టు తప్ప యింకా ఏవీ అరెస్టులు జరుగలేదు. అతనిని బెంబులుపై వదిలిపెట్టారు. గంగిసేని వద్ద రైళ్లపైనున్న ప్రేలుళ్లపై రైల్వే పోలీసు దర్యాప్తు చేస్తున్నది.

పట్టణ కార్యాచరణసమితికి యింతకాలం కన్వీనర్‌మాత్రమే వున్నారు. నేడు ప్రముఖ న్యాయవాది శ్రీ సి. వి. యస్. రామకృష్ణను అధ్యక్షునిగాను, యింతవరకు కన్వీనర్‌అయిన శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావును కార్యదర్శిగాను ఎన్నుకున్నట్లు తెలిసింది.

ఆంధ్రోద్యమాన్ని అధోగతిపాలు చేసిన కారంచేడు నిర్ణయాలు

ఆంధ్రసేన హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 22: గత నాలుగేళ్లుగా వేలమంది ఆంధ్ర జాతి సర్వత్యాగాలు చేసి ఉద్యమాన్ని ప్రజాస్వామిక పద్ధతులతో నిర్వహిస్తున్నా, కేంద్ర ప్రభుత్వం వారు కళ్లుండి చూడలేక, చెవులుండి వినలేక ఆంధ్ర బిడ్డలను అమానుషంగా కాల్చి చంపుతూ ఆంధ్ర ప్రజల న్యాయమైన హక్కుల పోరాటాన్ని పక్రంగా చిత్రించిన నియంతవలె వ్యవహరిస్తున్న సందర్భంలో ఇంకెంత మాత్రం ప్రజల సహనాన్నిపరీక్షించక ప్రజాప్రతినిధులురాజ్యాంగప్రతిష్టంభనద్వారా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించాలి. ఇంత ఉద్ధృతంగా ప్రజా ఉద్యమం నడుస్తూంటే శాసనసభను సమావేశపరచటంలో విఫలమైనమన ప్రజా ప్రతినిధులు ఇంకెంతమాత్రం ప్రతినిధులుగా కొనసాగే నైతిక హక్కు లేదు. రాజ్యాంగ ప్రతిష్టంభన ఏర్పడినదాకనీసం సంవత్సరం తరువాత నైనా ఎన్నికలు నిర్వహించక తప్పదు. అప్పుడైనా ప్రజా ఆమోదం ద్వారా కేంద్రం వారి మూసిన కళ్లు తెరిపించ గలము" అని కృష్ణాజిల్లా ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ సుంకర మురళీధరరావు ఒక ప్రకటనలో హెచ్చరిస్తున్నారు.

"ఈ ప్రతినిధులు మరణ ఎన్నిక కాలే వేమో అని అసమర్థులు అలోసనలతో విద్యార్థులను, వ్యాపారస్థులను, ఎన్.జి.వో.లను, కార్మిక కర్షక సంఘాలను పరీక్షించ తగదు" అని ఆయన అన్నారు.

గత 15 రోజులుగా ఆంధ్రప్రాంతములో అనేక ముఖ్యపట్టణాలలో రైళ్లు దిగ్బంధన చేసి ఉద్యమం పరవళ్ళుతొక్కుతూ, ముఖ్యంగా విజయవాడ రైల్వేకార్యాలయాన్ని మూసివేసి కేంద్రం కళ్ళు తెరిపించే సందర్భములోతన్నా స్వార్థ, రాజకీయ, కుట్రనీతి ఉపయోగించి సంయుక్త కార్యాచరణసంఘంవారు కారంచేడులో ఆంధ్రఉద్యమానికి ద్రోహం చేశారు. ఒక రి రదయిదేసి సంయుక్త కార్యాచరణ సంఘం చేసిన విజ్ఞప్తియం గత మూడు రోజులుగా ఎలాంటి ప్రశాంత, ప్రభుత్వ అనుకూల వాతావరణాన్ని సృష్టించింది అలోచించండి. రాజకీయ స్వార్థంకోసం 3 కోట్లనుండి ఆంధ్ర ప్రజల ఉద్యమాన్ని పరీక్షించడం తగదని రైళ్లు నడవినా, రైల్వే ఆఫీసు పని చేసినా దానికి భాధ్యత కారంచేడులో వారు చేసిన (కుటిల) నిర్ణయాలు మాత్రమేనని శ్రీ మురళీధరరావు హెచ్చరించారు. ఆంధ్ర రాష్ట్రం కావాలని మనమూర్తిగా తలస్తే కారంచేడు నిర్ణయాలను తిరగతోడవలసి ఉందని కూడా ఆయన సూచించారు. శాంతియుతంగా పికెటింగు చేస్తున్న ఆంధ్రసేన నాయకులు శ్రీ కొల్లి రామచేంద్రరావు, శ్రీ ఎ. వి. యల్. నరసింహారావులను అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయటం అక్రమమని ఇలాంటి అరెస్టులు ఉద్యమాన్ని ఆపజాలవని కూడా కృష్ణాజిల్లా ఆంధ్రసేన అధ్యక్షులు విమర్శించారు.

——o:o——

'గుండమ్మకథ'ద్వారా ఎన్ జి వో.ల సహాయార్థం రు 7202 వసూలు

విజయవాడ, ఫిబ్రవరి 22: విజయా ప్రొడక్షన్స్ మద్రాసు వారి ఆధ్వర్యాన విజయా థియేటర్స్, దుర్గాకళామందిరం మేనేజిమెంటువారు 'గుండమ్మకథ' అనే చలనచిత్రాన్ని 16 వ తేదీనాడు ప్రదర్శించి అందుమూలంగా వసూలైన రు7202.80 నైనలను చేసి సమ్మె చేస్తున్న ఎన్.జి.ఒ.ల సహాయార్థం అందజేశారు.

పోలీ ప్రభుత్వం ఏర్పాటు: కడప మహిళల సభ విజ్ఞప్తి

కడప, ఫిబ్రవరి 22: కడపలో ఈ నెల 17వ తేదీనఆంధ్ర మహిళా కార్యాచరణసమితి ఆధ్వర్యాన పెద్ద పూరేగింపు జరిగింది. పూరేగింపు అనంతరం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో బహిరంగ సభ జరిగింది.

ఆంధ్ర మహిళా కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి, తిరుపతి న్యాయవాది శ్రీమతి శ్రీమతి చందిరారేవి బహిరంగ సభలో మాట్లాడుతూ, ఉద్యమాన్నిఉధృతం చేసేందుకుఆంధ్ర ప్రాంతం అంతటా మహిళా విభాగం ఏర్పాటు అవసరతను వివరించారు. చేసు అన్ని వర్గాలకు చెందిన మహిళలు ప్రధాని నాయకత్వాన్ని సవాలు చేస్తున్నారనీ, దేశాన్ని పాలించే నాయకురాలు సమస్యలన్ని మరువరంగా ఉండడం విచారకరమని అమె అన్నారు.

ఆంధ్ర మహిళా కార్యాచరణ సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా మహిళలు తమ కర్తవ్యాన్ని గుర్తించి, త్యాగాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.

కడప ప్రభుత్వ కళాశాల అధ్యాపకురాలు బి. పద్మావతి మాట్లాడుతూ, ఈ క్లిష్ట తరుణంలో లక్ష్య సాధనకు తమ కర్తవ్యాన్ని ఆంధ్రులు గుర్తించాలన్నారు.

అనంతపురం ఆంధ్ర మహిళా కార్యాచరణ సమితి అధ్యక్షురాలు శ్రీమతి డి. వెజమ్మ, సంయుక్త కార్యదర్శి శ్రీమతి వి. లక్ష్మీదేవి ప్రభృతులు కూడా మాట్లాడారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నాయకత్వాన పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమనాయకులను కోరుతూ ఆంధ్ర మహిళా కేంద్ర కార్యాచరణ సమితి ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించారు. ఫిబ్రవరి 25 లోగా పోటీ ప్రభుత్వం ఏర్పాటు చేయనిచో కడప మహిళా విభాగం, ఆంధ్ర ప్రజా సమితితో కలసి అలాంటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని హెచ్చరించారు. ఆంధ్ర మహిళా కేంద్ర కార్యాచరణ సమితి ఉపాధ్యక్షురాలు, జిల్లా మహిళా కేంద్రకార్యాచరణ సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాజ్యలక్ష్మి & నగరాజన్ సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రసేన నాయకుల హెచ్చరిక

స్థానిక ఆంధ్రసేన ఉపాధ్యక్షుడు శ్రీ రాజేంద్రగుప్తా, కార్యదర్శి శ్రీ డి. చంద్రమోహన్‌రెడ్డి, శ్రీ పానన్నగుప్తా ఒక ప్రకటన చేస్తూ, తమఅధ్యక్షుడు శ్రీ వి.ఎస్.మూర్తిని అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ అరెస్టులవల్ల ఉద్యమం మరింత తీవ్రం కాగలదని హెచ్చరించారు. (స్వ.వి)

——o:o——

నెల్లూరుకు శ్రీ బి. వి. రాక

నెల్లూరు, ఫిబ్రవరి 22: మాజీఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మొన్న సాయంత్రం ఇక్కడకు వచ్చారు. మృతవీరుల స్మారకచిహ్నాలను దర్శించి పూలమాలఉంచారు. శ్రీ చేబోలు హనుమయ్య, నెల్లూరు జిల్లా ఇరిషత్ అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిలు ఆయన వెంట ఉన్నారు. ప్రశాంతంగా ఉద్యమాన్ని కొనసాగించవలసిందిగా ప్రజలకు శ్రీ సుబ్బారెడ్డి హితవు చెప్పారు. శ్రీ సుబ్బారెడ్డి బాపట్ల వెడుతున్నారు.

ఏలూరులో పోలీసు వ్యాన్ అటకాయింపు

ఏలూరు, ఫిబ్రవరి 22: కొందరు ఆందోళనకారులు మొన్న మధ్యరాత్రి లాడ్జి సమీపంలో ఒక పోలీస్ వాన్‌ను అటకాయించి, ఆ వ్యాను నుంచి ఫైర్‌లెస్ పరికరాలు తీసివేసి సమీపంలోని కాలువలో పారవేశారు. ఆ వాన్‌లో డ్రయివరు, ఒక సాయుధ పోలీస్ మాత్రమే ఉన్నారు. తర్వాత పోలీసులు అన్వేషణ జరిపి కాలువలో పడివున్న ఫైర్‌లెస్ పరికరాలు మవుతోపోస్ తమ కనుగొన్నారు. ఈ సందర్భంగా 12 మందిని పోలీసులు అరెస్టుచేశారు. కస్టడీలో ఉండగా వారిలో కొందరిని పోలీసులు కొట్టినట్టు ఆరోపించబడింది. (స్వ. వి)

——o:o——

కావలిలో బంద్: పికెటింగ్ సందర్భంగా 36 మంది అరెస్ట్

కావలి, ఫిబ్రవరి 22: ఈ నెల 19న కావలిలో బంద్ విజయవంతంగా జరిగింది. పోలీస్ స్టేషన్ వద్ద రెండు గంటలసేపు ఆందోళనకారులు పికెటింగ్ జరిపారు. 14 మంది ఎన్. జి. వో.లు సహా 36 మందిని అరెస్టు చేశారు. మాజీ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ రామమూర్తి, మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ అయ్యపురెడ్డి, ఎస్. సుబ్రహ్మణ్యం, జిల్లా ఎన్. జి. వో.ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కామేశ్వరరావు, రాష్ట్ర డ్రయివర్ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ, విశోదయ కళాశాల అధ్యాపకులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

ఆకివీడు బంద్:

వంటెద్దు బండ్ల పూరేగింపు

ఆకివీడు, ఫిబ్రవరి 22: ఆకివీడు ఐక్యకార్యాచరణ సమితి పిలుపు మేరకు ఆకివీడు, అయిభీమవరం, చెర్కుమిల్లి, దుంపగడప, చినకాపవరం గ్రామాలలో బంద్ విజయప్రదంగా జరిగినది. ఈ సందర్భములో ప్రత్యేక రాష్ట్రాన్ని కావాలని కోరుతూ స్థానిక వంటెద్దు బండ్ల సంఘం వారి ఆధ్వర్యంలో సుమారు 100 వంటెద్దు బండ్లు ప్రత్యేక అలంకరణతో గ్రామమంతా పూరేగింపు జరిపేరు.



తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, పాండిచేరిలలో పంపిణీదారులు:

(కాంట్రాక్టర్ ఇంజినీరింగ్ కంపెనీ (ప్రైవేట్ లిమిటెడ్, 49/51. సెకండ్‌లైన్‌బీచ్, మద్రాసు—1 * యునైటెడ్ అగ్రోఇంజినీరింగ్ (ప్రై) లిమిటెడ్, 147, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ * ఇ. కృష్ణారావు & బ్రదర్స్, అల్వార్ సీతారామరాజురోడ్, సూర్యాలాగ్, విశాఖపట్నం * సర్విస్ అండ్ సప్లయి కార్పొరేషన్, 84, మింట్‌స్ట్రీట్ (3వ అంతస్తు) మద్రాసు—1 * సదర్న్ వేర్ హౌస్ కంపెనీ, 38/3, మవుంట్‌రోడ్, పోస్టుబాక్సు నెం. 741, మద్రాసు—6 * సి. ఎస్. రెడ్డి, 40/441డి. రైల్వే స్టేషన్ రోడ్, కర్నూలు (ఆంధ్రప్రదేశ్) * కె. ఎస్. గౌడర్ & కో, లత కార్నర్, మైలాపూరు, మద్రాసు—4 * నల్లి ట్రేడింగ్ కంపెనీ, మెట్టూరుడిపో, నామక్కాల్ (సేలంజిల్లా) * మేకనీల్ అండ్ బారీ లిమిటెడ్, ఇంజినీరింగ్ & ఇండస్ట్రీస్ డివిజన్, 153, మవుంట్‌రోడ్, మద్రాసు—2)

ఇక సమ్మె విరమణకు నిర్దిష్ట చర్యల ఆవశ్యకత

ఎన్. జి. వో. నాయకులకు కావలికి చెందిన 20 మంది ఉద్యోగుల విజ్ఞప్తి

కావలి, ఫిబ్రవరి 22: కావలికి చెందిన 20 మంది ఎన్. జి. వో. లు ఈ క్రింది విధంగా ఉద్యోగ సంఘ నాయకులకు నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు: ముల్కీ సమస్యపై సుప్రీం-కోర్టు తీర్పు ఆంధ్రప్రాంతములోని ఉద్యోగులలో సహజంగా కొన్ని అనుమానాలు ఆందోళనలు రేకెత్తించింది.

ఉద్యోగుల సంఘ నాయకత్వం ప్రస్తుత మంలో ముల్కీ రూల్సు, తెలంగాణా ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెటుల రద్దుకై కాలపరిమితి గల సమ్మెకు పిలుపు నిచ్చింది. కాని సమ్మెమధ్యకాలంలో ముల్కీరూల్సురద్దు సమస్యను పరిష్కరించి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం తమ ధ్యేయమని ప్రకటించి, కాలపరిమితిగల సమ్మెను నిరవధిక సమ్మెగా మార్చింది. తద్వారా యీ ఉద్యమం రాజకీయ సమస్య అయి, ఉద్యోగుల పరిధి దాటి పూర్తిగా రాజకీయ నాయకులచేతిలోకి పోయింది. వివిధ పేరలు ఉద్భవించి ఎవరికి వారే బంద్‌లు, హర్తాలు జరిపించుచున్నారు. యీ ప్రత్యేకాంధ్ర ఉద్యమం యిప్పటికి మూడు నెలల నుండి జరుగుచున్నది. యింకా కనీసం మూడు నాలుగు నెలలైనా కొనసాగవలసి ఉంటుందని మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు ప్రకటించుచున్నారు. అంటే ప్రత్యేకాంధ్ర సిద్ధించటానికి దీర్ఘకాలం రాజకీయ, అందోళనతో పాటు ఉద్యోగులు కూడా సమ్మె చేయవలసి యున్నది. ఇంత దీర్ఘకాల సమ్మెలో యిక ముందు ఎంత మంది ఉద్యోగులు నిలబడగలరాయని సందేహంగా యున్నది. ఎంతో పేదవారగా ఉద్యోగులకు బజారులో అప్పు లిచ్చుటలేదు. పనిపాపలకు పాలడబ్బాలు కైలం కొనలేక నానా యిబ్బందులు పాలగుచున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది సమ్మెలో ఉన్నందున వైద్య వసతి లేదు. నిత్యం అనేక మంది పస్తులతో కాలం గడుపుచున్నారు. పైకి చెప్పుకోలేక వంటిలిగుపుతో మధ్య తరగతి మనస్తత్వముతో తిరుగుచున్నారు. ఇంట్లో భార్యా బిడ్డలు యీ బాధ పడలేక యీ సమ్మెను మాని వెంటనే ఆఫీసులకువెళ్లండని వత్తిడి చేస్తున్నారు.

అనుభవపరులైన మా ఉద్యోగుల నాయకులు కూడా బహుశా యిన్ని రోజులు ఈ ఉద్యమం కొనసాగుతుందని అనుకొని ఉంటే మమ్ములను యీ సమ్మెలోకి దించి ఉండరేమో!

గతంలో మనం ఆర్థిక కోర్కెలకై ఈ నాటికంటె ఎక్కువ సంఘాలతో కలసి 56 రోజులు సమ్మె చేసినపుడు ప్రభుత్వం మన కోర్కెలు అంగీకరించక భీష్మించినపుడు మన ఉద్యోగులు సమ్మెను కొనసాగించలేరని ఆధైర్యము నాయకులకు ఏర్పడినపుడు గౌరవ ప్రదంగా సమ్మెను ఫలిత రహితంగా విరమించి తర్వాత ప్రభుత్వముతో సంప్రదింపులద్వారా సమ్మె రోజులకు జీతం సాధించుకొన్న విషయం మనకందరకు గుర్తున్న విషయమే.

ఇప్పుడు అటువంటి 56 రోజులను అధిగమించి 76 రోజులు దాటుతున్నప్పటికీ మా నాయకులు ముందు ప్రకటించినట్లుగా సమ్మెను కొనసాగించలేరని ఎందుకు విస్మరించినారో అర్థము కాని విషయం.

కాన ఉద్యోగ సంఘ నాయకులు ఇప్పటికయినా సమ్మె విరమణకు గౌరవ ప్రదమైన చర్యలు కైకొని నిర్దిష్టమైన ఆదేశమును 1—3—1973 లోపల ఉద్యోగులకు చేరుటగుట ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాము అని వారు ప్రకటనలో పేర్కొన్నారు.


ఈ స్టార్ కార్డును మీ అగ్గిపెట్టె యొక్క అడుగు భాగములో అంటించండి.
ఇప్పుడు స్టెయిన్‌లెస్ స్టీలు నుండి అతి మెత్తని క్షౌరపరిని పొందండి.
కొత్త సూపర్ స్టీల్‌తో
1 2 3 4 5 6
7 8 9 10 11 12
13 14 15 16 17 18
19 20 21 22 23 24
25 26 27 28 29 30
ఇప్పుడు జీవితం గంభీరమైనది. అదే హాయి! మళ్ళీ ఇంకో సారి బ్లేడు తీసుకోండి. అదే హాయి! మళ్ళీ ఇంకో సారి బ్లేడు తీసుకోండి. అదే హాయి! మళ్ళీ ఇంకో సారి బ్లేడు తీసుకోండి. అదే హాయి! మళ్ళీ ఇంకో సారి బ్లేడు తీసుకోండి. అదే హాయి! మళ్ళీ ఇంకో సారి బ్లేడు తీసుకోండి. అదే హాయి! మళ్ళీ ఇంకో సారి బ్లేడు తీసుకోండి. అదే హాయి! మళ్ళీ ఇంకో సారి బ

మొదటి వారంలోనే రు. 6,69,03,7.83 నెట్ వసూళ్ళు సాధించి, రు. 6,22,580— నెట్ షేర్లతో సరికొత్త రికార్డు నెలకొల్పిన చిత్రం!

వైజాగ్ ... జగదాంబ 70 ఎం.ఎం (ఎ.సి.)
విజయవాడ... శ్రీవెంకటేశ్వర (ఎ.సి.)
గుంటూరు... నాజ్ అప్సర (ఎ.సి.)
కాకినాడ ... థియేటర్ స్వప్న (ఎ.సి)

సమాధి
SAMADHI
బంగారు పతకాలు పొందిన చిత్రం
ధర్మేంద్ర
జయభాదురి
ధర్మేంద్ర
అశాపరేఖ
దర్శకత్వం: కె.బి.తిలక్
సంగీతం: S.S.ఖిలింగ్ లాల్ జీ

ధరలు పెంచడం ఉద్యమానికి వెన్నుపోటు

వర్తకులకు శ్రీ గౌతు లచ్చన్న హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 22: ఆంధ్ర ప్రజాసమితి అధ్యక్షులు, కేంద్ర కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు సంఘాలకు శ్రీ గౌతు లచ్చన్న వర్తకులకు ఈ దిగువ విజ్ఞప్తి చేయుచున్నారు:—

సర్వాంధ్ర రాష్ట్ర సాధారణ్యమాన్ని బలంగా తీసుకుని వర్తకులంతా చౌదరులు నిత్యావసర వస్తువుల ధరలు, ఆహారధాన్యాల సరుకులు, సిమెంటు పెట్రోలు, కిరసనాయిలు వంటి వాటిపై ధరలు విపరీతంగా పెంచి పేదవారి తమపట్ల ఎక్కువగా విశ్వాసమున్నప్పటికి "తెలు, తెలు— రాలేదు" అనే సాకులు చెప్పి బ్లాక్ మార్కెటింగ్ ప్రారంభించారని ఆంధ్రత అన్ని ప్రాంతాల ప్రజలు మండిపడుతున్నారు.

విద్యార్థులు, యువజనావళి, ఎన్. జి. ఓ. లు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజినీర్లు, ప్రజాసామాన్య స్త్రీ, పురుషులు, ఆబాలగోపాలం ఈ ఉద్యమాన్ని తీవ్రతరంగా నడుపుతున్నారని, ఈ లక్షలాదిమంది ప్రజల్లో ఆంధ్ర అనే పవిత్రభావం కలిగి ఎన్నెన్ని కష్టనష్టాలకు గురి అవుతున్నారని, రాబోవు 300 మంది ప్రాణాల పైకం బడ్డి ఆపివేసి కైనా ఈ ఆశయం కోసం అని, వేలాది కార్యకర్తలు త్యాగం చేసి ముందుకు తరుకు పడుచుంది, ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నది, ఈ పవిత్ర లక్ష్యంతోనని అందరు గుర్తుంచుకోవాలి. స్వార్థముతో— తెలిసో, తెలియకో అధికంగా ధరలు పెంచి ప్రజా సానుభూతికి జలగలై, ప్రజాకోటి తీవ్ర తాలను మరింత పెంచడం తగదని హెచ్చరిస్తున్నాను.

ఈ తరుణంలో వర్తకవర్గం కూడా ఒక వైపున ఉద్యమానికి సహకారం అందిస్తూ, మరొక వైపున ధరలు పెంచి బ్లాక్ మార్కెటింగ్‌కు పూనుకోవడం ఈ పవిత్ర ఉద్యమానికి వలోక్షంగా వెన్నుపోటు పొడవడమేనని — ఈ విధంగా ప్రభుత్వ దమన, దవర్జన్య దుష్ట విధానాలను వలోక్షంగా బయటపడవేసేనని గుర్తు చేస్తున్నాను

తాను ప్రస్తుత జీవితాన్ని కష్టమయం చేసుకుని కూలి పోరాటం సాగిస్తున్న విద్యార్థులు, యువకులు— ప్రజా జీవితాన్ని దుర్భరం చేసే బ్లాక్ మార్కెటర్లను క్షమించలేని పరిస్థితిని కల్పించవలదని— వారి హారిమని కోర్చోలుపడ్డారు వారి న్యాయమును తమ చేతులలోకి తీసుకొనే ప్రమాదం రాకుండా వర్తక వర్గాలు ముందుగానే చారిత్రక బాధ్యతను, సామూహిక ధర్మాన్ని గుర్తించవలసిందని హెచ్చరిస్తున్నాను.

లండన్‌లో భారత్ హైకమిషన్‌పై దాడి

పాక్ పౌరులు జరిపినట్లు పోలీసుల గుర్తింపు

లండన్, ఫిబ్రవరి 22: మొన్న ఉదయం ఇక్కడ భారత హైకమిషనర్ కార్యాలయంపై దాడి చేసిన ముసుగు మనుషులు ముగ్గురు పాకిస్తానీయులని లండన్ పోలీసు ప్రతినిధి గుర్తించారు. అయితే వారి పేరు లను ఆయన తెలుపలేదు.

వీరిలో ఇద్దరిని పోలీసులు కాల్చి చేశారు. 15 సంవత్సరాల వయస్సు కలిగి, కత్తి చేత పట్టుకొని ఉన్న మూడవ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు.

భారతలో పాకిస్తానీ యుద్ధ ఖైదీల, నిర్బంధానికి తమ నిరసనను వీరు వ్యక్తం చేయ సంకల్పించి ఉండవచ్చునని ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్న స్కాట్‌లండ్ యార్డ్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ జాన్‌గ్రేర్డ్ నిన్న రాత్రి పత్రికా విలేఖరుల సమావేశములో చెప్పారు. అయితే ఈ దాడికి కారణాలను గురించి ఇంకా దర్యాప్తు జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఈ దాడి జరుగుతుండగా చూసిన కొందరు, దాడి జరిపినవారు కొన్ని రాజకీయ వైన నినాదాలు చేసినట్లు చెప్పారని ఆయన అన్నారు. భారత హైకమిషన్ సిబ్బందిపై వారు నిందాపూర్వకమైన వ్యాఖ్యలు ఏవైనా చేశారా అని ప్రశ్నించగా, వారు పెక్కు వ్యాఖ్యలు చేశారని, వాటిని నిందాపూర్వకమైనవిగా చెప్పుకోవచ్చునని ఆయన అన్నారు.

దాడి జరిపిన వారి దగ్గర నాటు తుపాకులు, కత్తులు, ఆసిడ్ బుడ్లు మున్నగునవి కలవని వారు హైకమిషనర్ కార్యాలయ సిబ్బందిలో 7 లేక నుండిపై దాడి చేశారని, వారిలో కొందరిని కట్టివేసి తమ బందీలు తీసుకు పోయారని ఆయన చెప్పారు.

"బ్లాక్ డిశంబరు" సంస్థగా చెప్పుకొంటున్న సంస్థ మొన్న ఇక్కడ భారత హైకమిషనర్ కార్యాలయంపై దాడికి తామే బాధ్యులమని పేర్కొన్నది. న్యూస్ పత్రిక ఈ సంస్థపై ప్రకటన చేసింది.

మహ్మద్‌బిన్ ఖాసిం అనే వ్యక్తి ఈ దాడికి బ్లాక్ డిసెంబరు సంస్థదే బాధ్యత అని, భారతలోని 90 వేల మంది పాకిస్తానీ ఖయిదీల స్థితిని గురించి ప్రపంచాన్ని హెచ్చరించేందుకు తమ సంస్థ ఆ విధంగా చేసిందని అన్నట్లు న్యూస్ పత్రిక తెలిపింది.

మీ నీటి సరఫరా సమస్యలన్నిటికి, మమ్ములను సంప్రదించండి

మీ అవసరాలకు అనుగుణ్యంగా, అనేక రకాల ఉచ్చజాతి పంపుల శ్రేణి నుండి మీకు కావలసిన పంపును ఎంచుతాము.

అమర్పు: నిపుణులైన మా మెకానిక్‌లు పంపును వెంటనే అమర్చుతారు.

సర్వీస్: ఎప్పుడు అవసరమైనా మా సమర్థమైన అమ్మకము తర్వాత సర్వీస్ వెంటనే దొరుకుతుంది.

సంప్రదించండి:
వాటర్ సప్లయి స్పెషలిస్ట్స్ ప్రై.లి.
పోస్ట్ బాక్సు నెం 1514, 7-2-200/1
మాన్‌షంటిరోడ్, సికింద్రాబాద్ (ఆ. ప్ర) 500003

Dattaram-WS 143 ta.

పెండ్లి పిలుపు

నా ద్వితీయ సోదరుడు లేటు వేదాంతం సత్యనారాయణ జ్యేష్ఠ కుమారుడు
చి॥ వేంకటరమణకు
శ్రీ జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి కనిష్ఠ కుమార్తె
చి॥ సౌ॥ లలితకుమారికి
ఖమ్మ శుభవారము 24—2—73వ తేది రాత్రి గం. 11—05 నిముషాలకు తెనాలి రామలింగేశ్వరరావుతో బరువుపడు వివాహమునకు బంధుమిత్రులెల్లరువిచ్చేయు ప్రార్థన
— ఇట్లు, వేదాంతం లక్ష్మీనారాయణ, తెనాలి, 19-2-73

తప్పక చూడండి!

పిచ్చి ప్రభుత్వానికి నిదర్శనం మా 'మహ్మద్ బిన్ తుగ్లక్'

పల్లవి చిత్ర సమర్పణ
మహ్మద్ బిన్ తుగ్లక్
దర్శకత్వం: B.V.నరసింహారావు
నిర్మాత: V.జగన్నాథరావు

నేడే విడుదల!
మధ్యాహ్నపు ప్రారంభం
విజయవాడ :: అమర A.C.
కాకినాడ :: స్వప్న A.C.



మీ అభిమాన నటుడు
రాజ్‌కుమార్ నటించిన
అందాలతార
శ్రీనాథ చంద్రావర్కర్
నటించిన

నడియాడ వాలా అసోసియేట్స్
దిల్ కా రాజా
హృదయమున కంఠి
సంగీతం: R.D.బర్మన్
Dil Ka Raja
శ్రీ వెంకట రమణా రిలీజ్

సంయుక్త
48 వ.వారం
కృష్ణ సమర్పణలో
జయప్రద విక్టరీ
పండంటి కాపురం
దర్శకత్వం: వేటూరి
నిర్మాత జి.హనుమంతరావు
ప్రొడక్షన్ దర్శకత్వం: లక్ష్మీదీపక్
పూర్ణానంద్ రిలీజ్

నేడే విడుదల
ఈ దిగువ కేంద్రములలో



బొంబాయిలో భారీ ఎత్తున నిర్మించిన
గొప్ప తెలుగు చిత్రం!
ఎదురులేని గొప్ప చిత్రంగా
శోభన్‌బాబు
నాటికి నేటికి స్పాంటేనియస్
నాడియా నటించిన
వసంత్ పిక్చర్స్
భలే గోడచారి
నిర్మాత – దర్శకుడు: హెచ్.ఎం.రెడ్డి

విజయవాడ... మేనక (ఏ.సి.)
గుంటూరు... కృష్ణా పిక్చర్ పాలెస్
గుడివాడ... నీలా మహల్
ఏలూరు... పాండురంగా
అమలాపురం... లీలామహల్
మచిలీపట్నం... నవకళా
కాకినాడ... మెజిస్టిక్
రాజమండ్రి... జయశ్రీ
— తదుపరి చిత్రం —
తెనాలి ... గెయిటీ – భీమవరం ... మారుతీ
— పూర్ణానంద్ రిలీజ్

విజయవాడ.. నవరంగ్ A.C.
విశాఖపట్నం.. లీలామహల్ A.C.



10 వ.వారం
సీతాకోకచిలుక
తుమ్మలపల్లి కళాకళ
సంగీతం: R.D.బర్మన్
రాజశ్రీ పిక్చర్స్ P.Ltd. రిలీజ్

ఆనందానికి ఆహ్లాదానికి
సాటి లేని మేటి చిత్రంగా
అందరూ ఏకగ్రీవంగా
ఎన్నుకున్న చిత్రం!

10 వ.వారం
ఉత్తమ... మహదేవన్
కె.యస్.ప్రసాద్... కృష్ణారావు
యన్.యస్.శంకర్

అమాయకుల పాలిటి దేవుడు!
దుండగుల పాలిట యముడు!



యం.యస్.రెడ్డి సమర్పించు
సుందరం మూవీస్.....
వ.వారం
ఊరికి ఉపకారి
నిర్మాత: మోహన్ రెడ్డి
దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్
ఆంధ్ర: విజయా పిక్చర్స్